ప్రజా
రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -29 పేజీలు - 08 వెల - 06/- ఆదివారం 11 మే 2025

కాల్పుల విరమణ ఉల్లంఘన

ఒప్పందాన్ని ఉల్లంఘించిన పాకిస్థాన్.. తీవ్రంగా స్పందించిన భారత్

- శనివారం సాయంత్రం కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందాన్ని పాక్ ఉల్లంఘన
- గత కొన్ని గంటలుగా పలుమార్లు ఒప్పందానికి తూట్లు పొడిచిన పాకిస్థాన్
- భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ తీవ్ర ప్రకటన
- భారత సాయుధ బలగాలు తగిన రీతిలో స్పందిస్తున్నాయని వెల్లడి
- ఉల్లంఘనలపై చర్యలు తీసుకోవాలని పాక్‌కు భారత్ పిలుపు
- ఉగ్రదాడిని యుద్ధ చర్యగానే పరిగణిస్తామని భారత్ హెచ్చరిక
- భారత్ హెచ్చరికలతో బెంబేలెత్తిన పాక్ పాలకులు
- కాల్పుల విరమణకు అమెరికాతో మధ్యవర్తిత్వం
- చేసేది లేక కాళ్లబేరానికి వచ్చిన పాక్ పాలకులు
- పరిమిత దాడులతో సైనిక శక్తిని చాటిన భారత్
- ట్రంప్ విజ్ఞప్తిని అంగీకరించిన భారత్

న్యూఢిల్లీ, మే 10 రిపబ్లిక్ న్యూస్:- భారతదేశం, పాకిస్థాన్ మధ్య కుదిరిన ఒక అవగాహనను పాకిస్థాన్ పదేపదే ఉల్లంఘిస్తోందని భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ ఆరోపించారు. రాత్రి 11 గంటలకు కొద్దిసేపటి ముందు ఆయన ఒక సంక్షిప్త మీడియా సమావేశంలో ఈ విషయాలను వెల్లడించారు. పాకిస్థాన్ చర్యలకు భారత సాయుధ దళాలు తగిన రీతిలో బదులిస్తున్నాయని ఆయన స్పష్టం చేశారు."గత కొన్ని గంటలుగా, ఈ సాయంత్రం మనం కుదుర్చుకున్న అవగాహనను పాకిస్థాన్ పదేపదే ఉల్లంఘిస్తోంది," అని విక్రమ్ మిస్రీ తన ప్రకటనలో పేర్కొన్నారు. ఇటువంటి చర్యలు ఏమాత్రం ఆమోదయోగ్యం కావని ఆయన అన్నారు. "ఇది ఈరోజు ముందుగా కుదిరిన అవగాహనను పూర్తిగా ఉల్లంఘించడమే," అని ఆయన నొక్కి చెప్పారు. ఇరు దేశాల మధ్య సయోధ్యకు ఈ పరిణామాలు విఘాతం కలిగిస్తాయని ఆయన పరోక్షంగా సూచించారు.

భారత సాయుధ దళాలు పాకిస్థాన్ వైపు నుంచి జరుగుతున్న ఈ ఉల్లంఘనలకు "తగిన రీతిలో సమాధానం ఇస్తున్నాయని" మిస్రీ తెలిపారు. సరిహద్దుల్లో శాంతిని కాపాడేందుకు భారత్ కట్టుబడి ఉందని, అయితే తమ సార్వభౌమత్వానికి భంగం వాటిల్లితే చూస్తూ ఊరుకోబోమని ఆయన స్పష్టం చేసారు. "ఈ ఉల్లంఘనలను తక్షణమే సరిదిద్దాలని పాకిస్థాన్‌కు పిలుపునిస్తున్నాము," అంటూ ఆయన తన ప్రసంగాన్ని ముగించారు.

విక్రమ్ మిశ్రీ చేసిన ఈ తీవ్రమైన ఆరోపణలు, హెచ్చరికలపై పాకిస్థాన్ నుంచి ఇప్పటివరకు ఎటువంటి అధికారిక స్పందన వెలువడలేదు. ఈ తాజా పరిణామాలతో ఇరు దేశాల మధ్య మరోసారి ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

మిగతా 2లో

భవిష్యత్తులో ఉగ్రదాడిని యుద్ధ చర్యగానే

పరిగణిస్తామని భారత్ హెచ్చరిక

పాక్‌తో కాల్పుల విరమణ షరతులతో కూడినదే...

సింధు జలాలపై వెనక్కి తగ్గని భారత్!

పాకిస్థాన్‌తో కాల్పుల విరమణ ఒప్పందం షరతులతో కూడుకున్నదని ప్రభుత్వ వర్గాల వెల్లడి

సింధు జలాల ఒప్పందం నిలిపివేత సహా దౌత్యపరమైన చర్యలు యథాతథం

న్యూఢిల్లీ, మే 10 రిపబ్లిక్ న్యూస్:- భారతదేశ భద్రతా విధానంలో ఒక చారిత్రాత్మక మార్పు చోటుచేసుకుంది. భవిష్యత్తులో దేశ భూభాగంపై జరిగే ఎలాంటి ఉగ్రవాద చర్యలనైనా ఇకపై 'యుద్ధ చర్య'గానే పరిగణించాలని కేంద్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. ఇటీవల పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి, దానికి ప్రతిగా కొనసాగుతున్న 'ఆపరేషన్ సింధూర్' నేపథ్యంలో, ముఖ్యంగా పాకిస్థాన్‌కు ఇది ఒక స్పష్టమైన హెచ్చరిక అని ప్రభుత్వ ఉన్నతస్థాయి వర్గాలు ఐఏఎన్ఎస్‌కు తెలిపాయి. భవిష్యత్ ఉగ్రదాడులను యుద్ధ చర్యలుగా పరిగణించాలన్న ఈ నిర్ణయంతో, దశాబ్దాలుగా భారత్ అనుసరిస్తున్న 'వ్యూహాత్మక సంయమనం' అనే విధానానికి స్వస్తి పలికినట్లయింది. "ఇది కేవలం భద్రతాపరమైన మార్పు మాత్రమే కాదు, ఉగ్రదాడులను ఇకపై భారత్ విడివిడి ఘటనలుగా పరిగణించబోదని ప్రపంచానికి ఇస్తున్న సంకేతం" అని ప్రభుత్వ వర్గాలు ఐఏఎన్ఎస్‌కు వివరించాయి.

మిగతా 2లో

నీ అబద్ధం తాత్కాలికం... మా నిజం శాశ్వతం

: జగన్ పై నారా లోకేశ్ ఫైర్

జగన్ పాలనలో ప్రజలు గాలికొదిలేశారన్న లోకేశ్

నా సొంత నిధులతో మంగళగిరికి సాయం చేశానని వెల్లడి

సొంత డబ్బు కాబట్టే పసుపు రంగు మిషన్లు ఇచ్చానని వివరణ

ప్రజాధనంతో పార్టీ రంగులు వేయలేదని స్పష్టీకరణ

మే 10 రిపబ్లిక్ న్యూస్:- వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో ప్రజలను గాలికి వదిలేసి, ప్రజాధనాన్ని దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారని ఏపీ మంత్రి నారా లోకేశ్ తీవ్రస్థాయిలో విమర్శించారు. తాను ఎమ్మెల్యేగా కూడా లేని సమయంలోనే, మంగళగిరి నియోజకవర్గ ప్రజల పట్ల తన బాధ్యతను గుర్తించి, వారి స్వయం ఉపాధికి చేయూతనందించేందుకు వ్యక్తిగత నిధులను వెచ్చించానని లోకేశ్ తెలిపారు. కులమతాలకు అతీతంగా అర్హులైన ప్రతీ ఒక్కరికీ అండగా నిలిచానని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో తమపై దుష్ప్రచారం చేస్తున్నారంటూ లోకేశ్ ఈ సందర్భంగా మండిపడ్డారు.

"జగన్ గారూ మీరు అధికారంలో ఉన్న ఐదేళ్లూ ప్రజలని గాలికి వదిలేసి, జనం సొమ్ము దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారు. అప్పుడు నేను ఎమ్మెల్యేనీ కూడా కాను. ప్రజల కోసమే పుట్టిన తెలుగుదేశం పార్టీ నాయకుడిగా, నా మంగళగిరి నియోజకవర్గ ప్రజలకు స్వయం ఉపాధికి చేయూతనందించాలని నిర్ణయించుకున్నాను. మహిళలు, చేనేతలు, స్వర్ణకారులు, చిరువ్యాపారులకు అవసరమైన సామాగ్రి, ఆర్థిక సాయంతో చేయూతనందించాను. వీటన్నింటికీ నా సొంత నిధులు వెచ్చించాను.

మిగతా 2లో

అట్టహాసంగా మిస్ వరల్డ్ పోటీలు

జయజయహే రాష్ట్ర గీతాలాపనతో ప్రారంభం

250 మంది కళాకారులతో పేరిణి నృత్య ప్రదర్శన

ప్రారంభ వేడుకలకు దూరంగా ఉన్న సీఎం రేవంత్



హైదరాబాద్,: నగరంలో 72వ మిస్ వరల్డ్ పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. శనివారం సాయంత్రం గచ్చిబౌలి స్టేడియం వేదికగా పోటీలను ప్రారంభించారు. 110కిపైగా దేశాలకు చెందిన సుందరీమణులు ఈ కిరీటం కోసం

మిగతా 2లో

స్వగ్రామానికి వీరజవాన్ భౌతికకాయం

నివాళి అర్పించిన మంత్రి సవిత

ఊరేగింపేగా స్వగ్రామానికి చేరిక

నేడు అధికార లాంఛనాలతో అంత్యక్రియలు

హాజరవుతున్న మంత్రులు పవన్, అనిత, లోకేశ్

2లో

"దేశమే ప్రథమం"

నినాదంతో సమైక్యంగా ఉండాలి

భారత్-పాక్ కాల్పుల విరమణపై సీఎం చంద్రబాబు

రాజ్‌భవన్‌లో గవర్నర్ ఆధ్వర్యంలో సర్వమత సమ్మేళనం

భారత్-పాక్ కాల్పుల విరమణను స్వాగతించిన సీఎం చంద్రబాబు

ఉగ్రవాదంపై పోరులో త్రివిధ దళాలకు సంపూర్ణ మద్దతు

దేశ సమగ్రత విషయంలో కేంద్రానికి అండగా ఉంటామని స్పష్టీకరణ

2లో

ఆపరేషన్ కగార్‌కు సిందూర్ ఎఫెక్ట్

తాత్కాలికంగా నిలిచిపోయిన మావోల ఏరివేత

కర్రెగుట్టల నుంచి బలగాలు వెనక్కి -సరిహద్దులో వెళ్లేందుకు ఆదేశాలు

కాల్పుల విరమణ ఉల్లంఘన

న్యూఢిల్లీ, **మే 10 రిపబ్లిక్ న్యూస్:-**

దెబ్బకు దిమ్మ తిరిగింది. నడ్డి విరిగి..నడవలేని పరిస్థితుల్లో పాకిస్తాప్ కాళ్లబేరానికి వచ్చింది. నేరుగా భారత్ కాళ్లనే పట్టుకున్నా...కాదనడంతో అమెరికాను ఆశ్రయించింది. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో చెప్పించింది.ఐదు రోజుల్లోనే పాక్ ఇక ముందుకు అడుగు వేయలేని దుస్థితికి చేరింది. భారత రక్షణ దళాల దెబ్బకు పాక్ కోలుకోలేని దెబ్బతింది. ఇక యుద్ధంకాదుకదా...భారత సైన్యం ముందు నిలబడలేని దుస్థితికి వచ్చింది. ఈ క్రమంలో యుద్ధం వద్దంటూ కాళ్లావేళ్లా పడింది. మరోవైపు ప్రతీ ఉగ్రదాడిని యుద్ధచర్యగానే పరిగణిస్తామని శనివారం భారత్ చేసిన ప్రటకనతో వణికిపోయింది. మరోవైపు బలూచీస్థాన్ స్వతంత్రం ప్రకటించకుంది. ఈ క్రమంలో భారత్‌తో తలపడలేని పరిస్థితిలో చేతులెత్తేసింది. ఇప్పటికే చేయాల్సిన నష్టం చేసిన భారత్ కూడా ...కాల్పుల విరమణకు సరేనంది. అయితే..షరతలు వర్తిస్తాయని తేల్చిచెప్పేసింది. ఈ క్రమంలో విదేశాంగ మంత్రి జై శంకర్ కాల్పుల విరమణ ప్రకటిస్తూ ట్వీట్ చేశారు. మొత్తంగా పహల్గామ్ ఊచకోత తరవాత..పివోకెలో ఉగ్ర శిబిరాలపై దాడితో పాక్ దిమ్మతిరిగి మైండ్ బ్లాక్ అయ్యింది. తామేమీ తక్కువ తినలేదని బీరాలకు పోయి యుద్ధానికి కాలు దువ్వింది. గత బుధవారం భారత్ ఉగ్రశిబిరాలను ధ్వంసం చేయగానే ..పాక్ యుద్ధానికే దిగింది. దీంతో భారత్ తన దెబ్బ ఎలావుంటుందో రుచి చూపింది. ఈ దెబ్బకే దిమ్మతిరిగిన పాక్ చేతులెత్తేసింది. ఇప్పటికే అక్కడి ఎంపిలు పాక్‌ను దమ్మెత్తి పోశారు. యుద్ధం చేయలేమని హెచ్చరించారు. వినకుండా ఆర్మీ చీఫ్ మునీర్ ఒత్తిడితో కాలుదువ్వి...కాళ్లు విరగొట్టుకుంది. మొత్తంగా గత కొన్ని రోజులుగా భారత్-పాక్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతలకు తెరపడింది. కాల్పుల విరమణకు ఇరు దేశాలు అంగీకరించినట్లు భారత విదేశాంగశాఖ ప్రకటించింది. శనివారం సాయంత్రం 5గంటల నుంచి ఇవి అమల్లోకి వచ్చినట్లు తెలిపింది. అంతకుముందు ఇదే అంశంపై స్పందించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. భారత్-పాక్‌లు కాల్పుల విరమణకు అంగీకరించాయని, ఇందుకు అమెరికా మధ్యవర్తిత్వం వహించిందని ప్రకటించారు. శనివారం సాయంత్రం భారత విదేశాంగశాఖ ప్రతినిధి విక్రమ్ మిస్రీ మాట్లాడుతూ.. మధ్యాహ్నం 3.35 గంటలకు ఇరుదేశాల డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలటరీ ఆపరేషన్స్ స్థాయిలో ఇరుదేశాల మధ్య చర్చలు జరిగాయి. పాకిస్థాన్ డీజీఎంఓ భారత డీజీఎంవోకు ఫోన్ చేశారు. కాల్పుల విరమణకు ఇరు దేశాల సైనికాధికారులు అంగీకరించారు. సాయంత్రం 5గంటల నుంచి ఇది అమల్లోకి వచ్చింది. భూ, గగన, సముద్రతలాల నుంచి ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ కొనసాగుతుంది. వీటికి సంబంధించి ఇరుదేశాల సైన్యానికి తగిన ఆదేశాలు వెళ్లాయి. ఈ నెల 12న సాయంత్రం డీజీఎంవోలు మళ్లీ చర్చలు జరుపుతారని విదేశాంగ మంత్రి విక్రమ్ మిస్రీ వెల్లడిం చారు. ఇరు దేశాల మధ్య కుదిరిన కాల్పుల విరమణపై విదేశాంగశాఖ మంత్రి ఎస్ జైశంకర్ ఎక్స్ వేదికగా స్పందించారు. కాల్పుల విరమణ, సైనిక చర్యలను నిలిపివేయడంపై భారత్, పాక్ ఈ రోజు ఓ అవగాహనకు వచ్చాయన్నారు. ఉగ్రవాదం విషయంలో మాత్రం భారత్ తన రాజీలేని వైఖరిని కొనసాగి స్తుందని పేర్కొన్నారు. పహల్గాం ఉగ్రదాడితో కయ్యానికి కాలుదువ్విన పాకిస్తాన్ ఇప్పుడు భారత్ కన్నెర్ర చేయడంతో దిగ్గుతోచని పరిస్థితుల్లో పడింది. ఓవైపు ఆర్థిక వ్యవస్థ కుదేలయ్యిందంటూ ప్రపంచ దేశాల ముంగిట రుణాల కోసం వెంపర్లాడుతూ, ఉద్రిక్తతలు తగ్గించేందుకు ముందుగా భారత్ చొరవ తీసుకోవా లంటూ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తోంది. మరోవైపు, సొంత పౌరుల ప్రాణాలు బలపెట్టేందుకు నిస్సిగ్గుగా సిద్ధమవుతోంది. పాకిస్తాన్ దాడుల విషయంలో కేవలం ప్రతిసారీ మౌనంతో సాధ్యపడదని భారత్ ఇటీవల దాడులతో నిరూపించింది. ఈ క్రమంలోనే భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు తీవ్ర స్థాయికి చేరుకున్నాయి. భారత్, తన శక్తిని మౌనంగా చూపించకుండా, స్పష్టంగా వ్యూహాత్మకంగా పాకిస్తాన్ దురుద్దేశాలకు గట్టి కౌంటర్ ఇచ్చింది. ఈ ప్రతిస్పందనతో పాక్ చివరికి వెనక్కి తగ్గింది. అమెరికా మధ్యవర్తిత్వంతో, కాల్పుల విరమణ ఒప్పందానికి భారత్ అంగీకరించింది. ఈ నేపథ్యంలో శనివారం సాయంత్రం ఈ పరిస్థితులకు ముగింపు లభించింది. అయితే శాంతి అంటే బలహీనత మాత్రమే కాదు. అది సమర్థత, స్థిరత్వం, దేశ ప్రజల పట్ల నిబద్ధత గురించి ఆలోచించి తీసుకున్న నిర్ణయమని చెప్పవచ్చు. ఈ పరిణామం శాంతిని నిలుపు కోవడంతోపాటు సైనిక శక్తి ఎలా ఉపయోగిస్తుందో భారత్ మరోసారి పాకిస్తాన్ సహా అనేక దేశాలకు చూపించింది. ఈ క్రమంలో ఇరు దేశాల ప్రజల ప్రాణాల గురించి ఆలోచించిన భారత్ చివరకు శాంతి విధానానికి సమ్మతించింది. భారత్‌పై ఇటీవల పలు వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన ఆ దేశ రక్షణ శాఖ మంత్రి ఖవాజా ఆసిఫ్ తాజాగా మరోసారి తన నీచ బుద్ధిని, చేతకానితనాన్ని చాటుకున్నారు. ఇందుకు నిస్సిగ్గుగా పార్లమెంటును వేదికగా చేసుకున్నారు. అత్యవసర పరిస్థితులు తలెత్తితే మదర్సాలలో చదువుకునే విద్యార్థులను రెండవ రక్షణ కవచంగా ఉపయోగిస్తామని ఖవాజా ఆసిఫ్ పార్లమెంటులో ప్రకటించారు. అయితే భారతదేశం ప్రతీకార చర్యతో పాకిస్థాన్ పూర్తిగా భయపడింది. మధ్యవర్తిత్వం కోసం అమెరికాను ఆశ్రయించింది. అమెరికా భారత్- పాక్ మధ్య మధ్యవర్తిత్వం వహించింది. పాకిస్థాన్ కాల్పుల విరమణకు అంగీకరించింది. భారత్-పాకిస్తాన్ యుద్ధంపై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు.. కాల్పుల విరమణకు భారత్-పాక్ అంగీకరించాయి.. భారత్-పాకిస్థాన్ మధ్య మధ్యవర్తిత్వం వహించాం.. రాత్రంతా భారత్-పాకిస్థాన్‌లతో చర్చలు జరిగాయి.. రెండు దేశాలకు నా అభినందనలు.. తక్షణమే కాల్పుల విరమణకు ఇరు దేశాలు అంగీకరించాయని ట్రంప్ పేర్కొన్నారు. అయితే పాక్ గతచరిత్ర చూస్తే ఏనాడు కాల్పుల విరమణను పాటించలేదు. ఇప్పుడు ఎలా అంగీకరిస్తారన్నది చూడాలి.

భవిష్యత్తులో ఉగ్రదాడినియుద్ధ చర్యగానే

దీని ద్వారా, ఉగ్రవాదానికి ప్రతిగా కేవలం చట్టపరమైన చర్యలే కాకుండా, అవసరమైతే సైనిక శక్తితో బదులిస్తామని భారత్ తేల్చిచెప్పింది. ఈ సిద్ధాంతపరమైన మార్పుతో, సరిహద్దు ఉగ్రవాదానికి పాల్పడితే రాజకీయంగా, దౌత్యపరంగా, సైనికపరంగా భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని భారత్ స్పష్టం చేసింది.గత మూడు రోజులుగా రాత్రి సమయాల్లో ఉత్తర భారతదేశంలోని పలు సైనిక స్థావరాలు, పౌర నివాసిత ప్రాంతాలపై పాకిస్థాన్ డ్రోన్లు, క్షిపణులతో దాడులకు తెగబడుతున్న నేపథ్యంలో ఈ హెచ్చరిక ప్రాధాన్యతను సంతరించుకుంది. అయితే, భారత పటిష్టమైన వాయు రక్షణ వ్యవస్థ ఈ దాడులను పూర్తిగా అడ్డుకోగలిగింది.రెండు వారాల క్రితం జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో పాకిస్థాన్ సంబంధిత ఉగ్రవాదులు జరిపిన కిరాతక దాడిలో 26 మంది పర్యాటకులు మరణించిన విషయం తెలిసిందే. ఈ దారుణ ఘటనకు ప్రతిస్పందనగా, భారత్ పాకిస్థాన్, పీవోకేలోని ఉగ్రవాద మౌలిక సదుపాయాలపై ఖచ్చితమైన క్రూయిజ్ క్షిపణులతో దాడులు నిర్వహించింది. ఆ తర్వాత ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి.
పాకిస్థాన్‌తో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం పూర్తిగా షరతులతో కూడుకున్నదని, ఉగ్రవాదంపై తమ వైఖరిలో ఎలాంటి మార్పు ఉండదని భారత ప్రభుత్వ వర్గాలు స్పష్టం చేశాయి. సింధు జలాల ఒప్పందం నిలిపివేత సహా పొరుగుదేశంపై తీసుకుంటున్న దౌత్యపరమైన చర్యలు కొనసాగుతాయని తేల్చిచెప్పాయి. కాల్పుల విరమణ కోసం పాకిస్థానే చర్చలు ప్రారంభించిందని ఈ వర్గాలు తెలిపాయి.
శనివారం కాల్పుల విరమణ ప్రకటించిన అనంతరం, భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ మాట్లాడుతూ, ఉగ్రవాదం విషయంలో భారత్ రాజీపడదని, ఈ వైఖరి మారదని స్పష్టం చేశారు.
ఇరు దేశాల డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలటరీ ఆపరేషన్స్ (డీజీఎంఓ) మధ్య జరిగిన చర్చల అనంతరమే కాల్పుల విరమణ అమల్లోకి వచ్చిందని విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ తెలిపారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మధ్యవర్తిత్వం వహించారని ప్రకటించినప్పటికీ, పాక్ డీజీఎంఓ భారత డీజీఎంఓకు ఫోన్ చేసి ఒప్పందం కుదుర్చుకున్నారని మిస్రీ వివరించారు.పహల్గామ్‌లో 26 మంది మృతి చెందిన ఉగ్రదాడి తర్వాత భారత్ పలు దౌత్యపరమైన చర్యలు ప్రకటించింది. ఇందులో భాగంగా సింధు జలాల ఒప్పందాన్ని భారత్ నిలిపివేసిన విషయం తెలిసిందే. ఇది కొనసాగుతుందని, ప్రస్తుత కాల్పుల విరమణ కేవలం సైనిక చర్యలకు మాత్రమే పరిమితమని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.ఆరు దశాబ్దాల నాటి ఈ ఒప్పందం ద్వారా సింధూ నదీ వ్యవస్థలోని జలాల పంపకం జరుగుతోంది. సట్లెజ్, బియాస్, రావి నదుల నుంచి సుమారు 33 మిలియన్ ఎకరాల అడుగుల (ఎంఏఎఫ్) నీటిని భారత్ నిరంతరాయంగా వినియోగించుకోవడానికి, పశ్చిమ నదులైన సింధు, జీలం, చీనాబ్ నుంచి సుమారు 135 ఎంఏఎఫ్ నీటిని పాకిస్థాన్ వాడుకోవడానికి ఈ ఒప్పందం వీలు కల్పించింది.

"దేశమే ప్రథమం" నినాదంతో సమైక్యంగా ఉండాలి

భారత్-పాక్ కాల్పుల విరమణపై సీఎం చంద్రబాబు

రాజ్‌భవన్‌లో గవర్నర్ ఆధ్వర్యంలో సర్వమత సమ్మేళనం

భారత్-పాక్ కాల్పుల విరమణను స్వాగతించిన సీఎం చంద్రబాబు

ఉగ్రవాదంపై పోరులో త్రివిధ దళాలకు సంపూర్ణ మద్దతు

దేశ సమగ్రత విషయంలో కేంద్రానికి అండగా ఉంటామని స్పష్టీకరణ

న్యూఢిల్లీ, **మే 10 రిపబ్లిక్ న్యూస్:-**
భారతదేశం, పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదరడం శుభపరిణామమని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ఎలాంటి పరిస్థితుల్లోనైనా 'దేశమే ప్రథమం' అనే నినాదంతో ప్రతి ఒక్కరూ దేశాన్ని కాపాడుకోవాలని, సమస్యలు ఎదురైనప్పుడు భారతీయులందరూ సంఘటితంగా నిలవాల్సిన ఆవశ్యకత ఉందని ఆయన ఉద్ఘాటించారు. ప్రపంచ శాంతికి ఉగ్రవాదం పెను సవాలుగా మారిందని, ఇది దేశంలో అనిశ్చిత పరిస్థితులకు, ఆర్థిక ఇబ్బందులకు కారణమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. భారత్-పాక్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో నేడు రాజ్‌భవన్‌లో గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆధ్వర్యంలో జరిగిన సర్వమత ప్రార్థనా సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పలు కీలక అంశాలపై ప్రసంగించారు.
శనివారం మధ్యాహ్నం 3:30 గంటలకు భారత్, పాకిస్థాన్ దేశాల ఆర్మీ ఉన్నతాధికారులు చర్చించుకుని కాల్పుల విరమణకు నిర్ణయం తీసుకోవడం ఒక సానుకూల పరిణామమని చంద్రబాబు అన్నారు. ఈ ప్రతిపాదన తొలుత పాకిస్థాన్ నుంచి రావడం, దానికి భారత్ అంగీకరించడం గమనార్హమన్నారు. "మన దేశానికి యుద్ధం చేయాలనే ఉద్దేశం లేదు. కానీ ఉగ్రవాదం, తీవ్రవాదంపై రాజీలేని పోరాటం కొనసాగిస్తామని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది," అని ఆయన తెలిపారు. ఇరు దేశాల ప్రతినిధులు 12వ తేదీన పరిస్థితిని సమీక్షించుకుంటారని వెల్లడించారు. ఉద్రిక్తతల కారణంగా నష్టపోయిన వారందరికీ సంతాపం తెలుపుతూ ఒక తీర్మానం చేయాలని సూచించారు."దేశ సమగ్రత పరిరక్షణకు ప్రధానమంత్రి, కేంద్ర ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నా తెలుగుజాతి, ఆంధ్రప్రదేశ్ ప్రజలు సంపూర్ణంగా అండగా ఉంటారు" అని ముఖ్యమంత్రి చంద్రబాబు పునరుద్ఘాటించారు. ఉగ్రవాదంపై పోరులో త్రివిధ దళాలకు అందరూ మద్దతుగా నిలవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఉగ్రవాదంపై మన దేశం చేస్తున్న పోరాటానికి అందరూ మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. పహల్గామ్ ఘటన అనంతరం సరిహద్దుల్లో ఐదారు రోజులుగా నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల్లో మన త్రివిధ దళాలు వీరోచితంగా పోరాడాయని కొనియాడారు. ఈ పోరాటంలో కొందరు సైనికులు, పౌరులు ప్రాణాలు కోల్పోయారని, వారిలో మన రాష్ట్రానికి చెందిన వీర సైనికుడు మురళీ నాయక్ కూడా ఉన్నారని గుర్తుచేశారు. 25 ఏళ్ల వయసులోనే దేశ రక్షణ కోసం, తన దేహంపై జాతీయ జెండా కప్పుకుని వీరమరణం పొందుతానని చెప్పి, పాకిస్థాన్‌తో జరిగిన పోరులో మురళీనాయక్ అసువులు బాశారని ఆయన త్యాగాన్ని స్మరించుకున్నారు.
ఇతర దేశాలను దెబ్బతీయాలనే ఆలోచన భారతదేశానికి లేదని, అయితే మన సార్వభౌమత్వానికి భంగం వాటిల్లితే మాత్రం తీవ్రంగా ప్రతిఘటిస్తామని సీఎం స్పష్టం చేశారు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే తీవ్రవాదాన్ని, ఉగ్రవాదాన్ని ఎన్నటికీ ఉపేక్షించబోమని హెచ్చరించారు. దేశంలోని ప్రతి కులం, ప్రాంతం, మతం దేశం కోసం పనిచేస్తామని ప్రకటించడం హర్షణీయమన్నారు. ప్రజాస్వామ్యంలో భిన్నాభిప్రాయాలు, విభిన్న సిద్ధాంతాలు ఉండవచ్చని, కానీ రాష్ట్ర, దేశ భవిష్యత్తు దృష్ట్యా ఎప్పుడూ వెనుకంజ వేయలేదని తెలిపారు.
ఆంధ్రప్రదేశ్‌లో మత విద్వేషాలకు తావులేదని, అందుకే అన్ని మతాల ప్రతినిధులతో కలిసి ఈ సమావేశం ఏర్పాటు చేశామని వివరించారు. దేశ రక్షణలో ప్రాణాలర్పించిన సైనికుల త్యాగాలను స్మరించుకుంటూ, భారతదేశం చేస్తున్న పోరాటానికి సంఘీభావం ప్రకటించాల్సిన అవసరం ఉందన్నారు. సరిహద్దు రాష్ట్రాల్లో ప్రజలు బాంబుల మోతతో తీవ్ర ఇబ్బందులు పడ్డారని, విద్యార్థులు స్వస్థలాలకు తిరిగి వచ్చారని గుర్తుచేశారు.

అట్టహాసంగా మిస్ వరల్డ్ పోటీలు

పోటీపడుతున్నారు. భారత్ తరఫున మిస్ ఇండియా నందిని గుప్తా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. గచ్చిబౌలి స్టేడియంలో 'జయజయహే తెలంగాణ' రాష్ట్ర గీతం ఆలాపనతో పోటీలు మొదలయ్యాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా నిర్వహించిన కార్యక్రమాలు అలరించాయి. 250 మంది కళాకారులతో పేరిణి నృత్య ప్రదర్శన నిర్వహించారు. పరిచయ కార్యక్రమంలో భాగంగా పోటీదారులు విభిన్న వస్త్రధారణతో ఆకట్టుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, డీజీపీ జితేందర్, తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ ఛైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డి, నగర మేయర్ విజయలక్ష్మి, మిస్ వరల్డ్ సీఈవో జూలియా మోర్లే, మిస్ వరల్డ్-2024 విజేత క్రిస్టినా పిస్కోవా తదితరులు ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. భారత్, పాకిస్థాన్ యుద్ధం నేపథ్యంలో హైదరాబాద్‌లో జరిగే మిస్ వరల్డ్ 2025 పోటీలపై పడింది. ఈ క్రమంలో 72వ మిస్ వరల్డ్ పోటీల ప్రారంభోత్సవానికి సిఎం రేవంత్ రెడ్డి దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నారు. యుద్ధం నేపథ్యంలోనే దూరంగా ఉంటున్నట్లు ఆయన కార్యాలయ వర్గాలు వెల్లడించాయి. అలాగే రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఇవ్వాల్సిన డిన్నర్‌ను కూడా రద్దు చేసినట్టుగా తెలిసింది. ఇండో,- పాక్ సరిహద్దుల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో మిస్ వరల్డ్ పోటీలను రద్దు చేయాలని, లేదా వాయిదా వేయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. ఈనెల 31వ తేదీ వరకు నగరంలోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో అత్యంత వైభవంగా ఈ పోటీలను నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు- చేస్తోంది. జూన్ 1వ తేదీన హైటె-క్స్‌లో గ్రాండ్ ఫినాలే జరుగనుండగా 120 దేశాలకు చెందిన సుందరీమణులు ఈ పోటీ-ల్లో పాల్గొంటున్నారు.

స్వగ్రామానికి వీరజవాన్ భౌతికకాయం

శ్రీసత్యసాయి,**మే 10 రిపబ్లిక్ న్యూస్:-**

ఆపరేషన్ సిందూర్‌లో వీరమరణం పొందిన ఆర్మీ జవాన్ మురళీనాయక్ భౌతిక కాయం బెంగుళూరు ఎయిర్‌పోర్టుకు చేరుకుంది. సాయంత్రం జవాన్ స్వస్థలం గోరంట్ల మండలం కల్లితండాకు పార్థీవదేహం చేరుకోనుంది. బెంగళూరు ఎయిర్ పోర్ట్‌లో మురళీ నాయక్ భౌతికకాయానికి మంత్రి సవిత నివాళులర్పించారు. విమానాశ్రయం నుంచి జవాన్ భౌతికకాయాన్ని స్వయంగా మంత్రి సవితతో పాటు-, సత్యసాయి జిల్లా అధికారులు స్వగ్రామానికి తీసుకువస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ సరిహద్దు కొడికొండ చెక్‌పోస్టు నుంచి జవాన్ భౌతికకాయాన్ని భారీ ర్యాలీతో స్వగ్రామం వరకు తీసుకెళ్లేందుకు పెద్ద ఎత్తున స్థానికులు తరలివస్తున్నారు. జవాన్ మురళీ నాయక్ అంత్యక్రియలు ఆదివారం స్వగ్రామం కల్లితండాలో జరుగ నున్నాయి. జవాన్ అంత్యక్రియలకు డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్, హోంమంత్రి వంగలపూడి అనిత , మంత్రి నారా లోకేష్ హాజరుకానున్నారు. గుమ్మయ్యగారిపల్లి నుంచి భారీ ర్యాలీని నిర్వహించిన అనంతరం అంత్యక్రియలు నిర్వహించనున్నారు. పాక్ జరిపిన కాల్పుల్లో మరణించిన నేపథ్యంలో అధికారిక, సైనిక లాంఛనాలతో జరిగే అంత్యక్రియలకు డిప్యూటీ-సీఎం, మంత్రులు లోకేష్, అనిత హాజరుకానున్నారు. ముందుగా మురళీ నాయక్ భౌతికకాయానికి నివాళి అర్పించి, కుటు-ంబసభ్యులను పరామర్శించిన అనంతరం అంత్యక్రియల్లో పాల్గొననున్నారు. డిప్యూటీ- సీఎం, మంత్రుల రాక నేపథ్యంలో కల్లితండాలో యుద్ధ ప్రాతిపదికన అంత్యక్రియలకు అధికారులు ఏర్పాట్లు- చేస్తున్నారు. అలాగే అంత్యక్రియల్లో కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు, వీఐపీలు పాల్గొననున్నారు. వీఐపీల రాకతో పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు- చేస్తున్నారు. వీర జవాన్ మురళీ నాయక్ తల్లిదండ్రులను కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మేనల్లుడు దేవినేని ధర్మతేజ పరామర్శించారు. ఈ సందర్భంగా జవాన్ తల్లిదండ్రులకు ఒక నెల వేతనం ఆర్థిక సాయం చెక్‌ను ధర్మతేజ అందజేశారు. మురళీ నాయక్ కుటు-ంబానికి అన్ని విధాలా అండగా ఉంటామంటూ కుటుంబ సభ్యులకు ఓదార్పునిచ్చారు. అలాగే మురళీనాయక్ కుటు-ంబాన్ని మహారాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి ఉదయ్ సమంత్ పరామర్శించారు. మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఏక్నాథ్ షిండే వీడియో కాల్ ద్వారా మురళీ నాయక్ తల్లిదండ్రులను పరామర్శించారు. వీర జవాన్ విగ్రహాన్ని మురళి నాయక్ జన్మస్థలమైన ముంబైలో ఏర్పాటు- చేస్తామని ఈ సందర్భంగా మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.మరోవైపు ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా జమ్మూ కశ్మీర్ యుద్ధ భూమిలో పోరాడుతూ అసువులు బాసిన తెలుగు జవాన్ మురళీ నాయక్‌కు హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అండగా నిలిచారు. జవాన్ కుటుంబానికి తన వంతుగా ఆర్థిక సాయం అందజేశారు. ఒక నెల జీతాన్ని మురళీనాయక్ కుటుంబానికి ఇస్తున్నట్లు- ప్రకటించారు. ఈనెల 12న మురళీ నాయక్ స్వగ్రామానికి ఎమ్మెల్యే బాలయ్య వ్యక్తిగత కార్యదర్శులు వెళ్లనున్నారు. ఈ సందర్భంగా జవాన్ కుటుంబ సభ్యులను పరామర్శించి.. ఆపై బాలయ్య ప్రకటించిన నగదును వారికి అందిజేయనున్నారు.

నీ అబద్ధం తాత్కాలికం... మా నిజం శాశ్వతం

కుల, మత అంతరాలు పాటించకుండా... తమ కాళ్లపై తాము నిలబడాలనుకునే మహిళామణులు వేలాదిమందికి స్త్రీశక్తి పేరుతో ఉచితంగా శిక్షణ ఇచ్చి, ట్రైనింగ్ పూర్తయ్యాక సర్టిఫికెట్లు, ఉచితంగా టైలరింగ్ మిషన్, మెటీరియల్ అందజేశాను. మంగళగిరి స్త్రీ శక్తి కేంద్రం 2022 జూన్20 ప్రారంభించాం. ఈ కేంద్రం ఇప్పటివరకూ 43 బ్యాచ్ లలో 2226 మంది శిక్షణ పూర్తిచేసుకోగా, వీరందరికీ మిషన్లు అందజేశాం.తాడేపల్లిలో స్త్రీ శక్తి కేంద్రం 2023 ఫిబ్రవరి 1న ప్రారంభమైంది. ఇక్కడ 17 బ్యాచ్ లలో శిక్షణ తీసుకున్న 666 మందికి మిషన్లు ఉచితంగా ఇచ్చాం. దుగ్గిరాలలో 2023 ఏప్రిల్ 10న ఆరంభించిన స్త్రీశక్తి కేంద్రంలో 16 బ్యాచ్ లలో 616 మంది ట్రైనింగ్ పూర్తి చేసుకోగా, వీరందరికీ మిషన్లు పంపిణీ చేశాం. ఇప్పటివరకూ 3508 మందికి శిక్షణ పూర్తిచేసి, ఉచితంగా నాణ్యమైన కుట్టు మిషన్లు అందజేశాం.
ఇవన్నీ నా జేబులోంచి తీసిన డబ్బులు, నా ఖాతాల నుంచి వెచ్చించిన సొమ్ములు కాబట్టే... శుభానికి సంకేతమైన నా పార్టీ పసుపు రంగు మిషన్లు ఇచ్చాను. జనం సొమ్ముతో పెట్టిన పథకాలకు నీలా పార్టీ రంగులు, నీ పేర్లు పెట్టుకోవాలనే యావ మాకు లేదు. నీ అబద్ధం తాత్కాలికం. మా నిజం శాశ్వతం" అంటూ లోకేశ్ మండిపడ్డారు.

వైద్య ఆరోగ్యశాఖలో NHM,CHO లు పనిచేసూ రెండు సంవత్సరాలుగా జీతభత్యాల డిమాండ్

కర్నూలు ప్రతినిధి మే 10(రిపబ్లిక్ న్యూస్):

వైద్య ఆరోగ్య శాఖ లోని NHM క్రింద CHOలుగా పని చేస్తు గత 2 సంవత్సరాలుగా జీతభత్యాల విషయంలో ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నాము, దీనికి సమబంధించి మా న్యాయమైన డిమాండ్ల సాధన గా కోసం చేపట్టిన నిరవధిక సమ్మె 13రోజు కావస్తున్న అధికారుల నుంచి సమస్యల పరిష్కారానికి ఎలాంటి చర్చలకు కూడా పిలవడం లేదు.మా న్యాయమైన డిమాండ్స్ లో భాగంగా 6 సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసుకున్న CHO నీ రెగ్యులర్ చేయాలి,NHM ఉద్యోగులలో సమానంగా 23% వేతన సవరణ చేయాలి,ప్రతి నెల సాలరీ తో పాటు ప్రోత్సాహకాలు కూడా వేయాలి,ఈపీఎఫ్ పునరుద్ధరించాలి,HR పాలసీ,నిర్దిష్టమైన జాబ్ చార్ట్ ఇవ్వాలి,, ఈ డిమాండ్స్ సాధించేవరకు సమ్మె కొనసాగిస్తాం ఈ కార్యక్రమానికి APNGOs కర్నూలు జిల్లా అధ్యక్షులు వెంగళరెడ్డి ,AP Government నర్సెస్ అసోసియేషన్ అధ్యక్షుడు బంగారీ మరియు ఇతర నాయకులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్నూలు డిస్ట్రిక్ట్ APMCA ప్రెసిడెంట్ చందన ,వర్కింగ్ ప్రెసిడెంట్ గురుప్రసాద్, సెక్రటరీ%వైస్ ప్రెసిడెంట్ నాగరాజు,Treasure కార్తీక్,అఖిలసభ్యులు పాల్గొన్నారు

తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన వాహీద్ హుస్సేన్

కర్నూలు ప్రతినిధి మే 10 (రిపబ్లిక్ న్యూస్)

తాడేపల్లిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వాహీద్ హుస్సేన్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా కలిసారు.

ఈ సందర్భంగా పార్టీని బలోపేతం చేయడంపై, రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న రాజకీయ పరిణామాలపై, మరియు ముఖ్యమైన సంస్థాగత విషయాలపై చర్చించారు. పార్టీ కార్యకలాపాలు మరింత ప్రభావవంతంగా సాగేలా ఏయే సూచనలు తీసుకోవాలో అధ్యక్షుడు కీలక సూచనలు చేశారు. వాహీద్ హుస్సేన్ పార్టీ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని అధ్యక్షుడికి హామీ ఇచ్చారు. పలు సమస్యలను వాహీద్ హుస్సేన్ రాష్ట్ర అధ్యక్షుడి దృష్టికి తీసుకుని పోయారు.

రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యం

కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపిఎస్

కర్నూల్ జిల్లా ఇంచార్జి ఎస్పీ అదిరాజ్ సింగ్ రానా ఐపియస్ .

కర్నూలు ప్రతినిధి మే 10 (రిపబ్లిక్ న్యూస్)

ప్రతి శనివారం రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు అధికారులకు కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ శ్రీ కోయ ప్రవీణ్ ఐపియస్ గారు, కర్నూల్ జిల్లా ఇంచార్జి ఎస్పీ అదిరాజ్ సింగ్ రానా ఐపియస్ గారులు ఆదేశాలు జారీ చేశారు. వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయా పోలీసుస్టేషన్ పరిధులలో జిల్లా పోలీసు అధికారులు ప్రజలకు రోడ్డు భద్రత , ట్రాఫిక్ నిబంధనల పై సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. బైక్ లు నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్లు ధరించే విధంగా , ఓవర్ స్పీడ్ , ఓవర్ లోడ్ తో వాహనాలు వెళ్ళకుండా, డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని తదితర రోడ్డు భద్రత ప్రాముఖ్యతల పై ప్రజలకు అవగాహన కల్పించారు.

అకాల వర్షంతో తడిసిన వరి ధాన్యం

ధర్మారం మార్కెట్ యార్డు ను పరిశీలించిన ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, ధర్మారం మే10 (రిపబ్లిక్ న్యూస్)

పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలో శనివారం అకాల వర్షం కురవడంతో రైతుల వరి ధాన్యం తడిసి నష్టం వాటిల్లింది. వాన సుమారు 20 నిమిషాల పాటు ఏకధాటిగా అకస్మాత్తుగా కురిసింది. దీంతో స్థానిక మార్కెట్ యార్డులో రైతులు పోసిన వరి ధాన్యం తడిసింది. రైతులు తమ పంట పొలాల నుంచి పోసిన వరి ధాన్యం ను ట్రాక్టర్లలో మార్కెట్ యార్డు ఆవరణలో ఆరబెట్టారు. ఈ విషయం తెలిసిన వెంటనే ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ అకాల వర్షంతో తడిసిన వరి ధాన్యం ను పరిశీలించారు సాయంత్రం మార్కెట్ యార్డును సందర్శించి న విప్ అడ్లూరి మాట్లాడుతూ తడిసిన ధాన్యం ను ప్రతి గింజ ను కొనే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటున్నదన్నారు ఈ కార్యక్రమంలో రైతులు మార్కెట్ కమిటీ చైర్మన్ రూప్ల నాయకు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే, గ్రామీణ ప్రాంత బాలికలు ఫ్రీ రెసిడెన్షియల్ హైస్కూల్ ఫర్ గర్ల్స్ పాఠశాలలో ప్రవేశ పరీక్ష ద్వారా 6,7,8 వ తరగతులలో చేరండి

:- ముడియాల.వెంకటరమణారెడ్డి(ట్రస్టు ట్రెజరర్ %డ%ఇండియన్ ఆర్మీ మాజీ సైనికులు)

పాములపాడు మే 10 రిపబ్లిక్ న్యూస్:-

పాములపాడు మండలంలోని, కృష్ణానగర్ గ్రామానికి చెందిన ఇండియన్ ఆర్మీ మాజీ సైనికుడు %డ% వి కె ఎం ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ట్రెసరర్ ముడియాల.వెంకటరమణారెడ్డి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కర్నూలు నగరంలో ప్రముఖ విద్యావేత్త %డ% ట్రస్ట్ చైర్మన్ వావిలాల కృష్ణమూర్తి వారి అధ్వర్యంలో స్థాపించిన వావిలాల కృష్ణమూర్తి ఎడ్యుకేషనల్ ట్రస్టు వారి ఫ్రీ రెసిడెన్షియల్ ఫర్ గర్ల్స్ హైస్కూల్ లో గ్రామీణ ప్రాంతాల్లో, ప్రభుత్వ పాఠశాలలో చదివే బాలికలు 6,7,8 వ తరగతులలో ఈరోజు నుండి ప్రతి ఆదివారం పెట్టే ఎంట్రెన్స్ టెస్ట్ ద్వారా అడ్మిషన్ పొందవచ్చు అన్నారు.

ఈ సందర్భంగా ఇండియన్ ఆర్మీ మాజీ సైనికుడు %డ% ట్రస్ట్ ట్రెసరర్ ముడియాల.వెంకటరమణారెడ్డి



మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న గ్రామీణ బాలికలకు మాత్రమే ఈ ఫ్రీ రెసిడెన్షియల్ హైస్కూల్లో చేరడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ ప్రవేశ పరీక్ష ఈనెల-4 వ తేది జరిగిందని, మళ్లీ ఈరోజు (11వ తేదీ),18,25 వ తేదీలలో అంటే ప్రతి ఆదివారం నిర్వహిస్తారన్నమాట.6, 7,8 వ తరగతిలో ప్రవేశానికి, పాస్పోర్ట్ సైజు ఫోటో, ఆధార్ కార్డు జిరాక్స్ లు తీసుకురావాలన్నారు.

ఆసక్తి కలిగిన గ్రామీణ ప్రాంత బాలికలు పరీక్షకు వచ్చే ముందు రోజు క్రింది నంబర్స్ కు ఫోన్ చేసి, తమ పేర్లుతెలియచేయాలన్నారు.

వివరాలకు కళ్యాణదుర్గం.స్వర్ణలత (ప్రిన్సిపాల్ %డ%ట్రస్ట్ సెక్రటరీ) వావిలాల కృష్ణ మూర్తి ఎడ్యుకేషనల్ ట్రస్ట్

వివియన్ ఫంక్షన్ హాల్, గుత్తి పెట్రోల్ బంక్ దగ్గర, రామేశ్వర నగర్,కర్నూలు సంప్రదించవచ్చు అన్నారు. మరిన్ని వివరాలకు9848626114, %డ% 9000911477 ఈ ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి కనుక్కోవచ్చు

పాములపాడు మండల సర్వసభ్య సమావేశంలో సమస్యలపై అధికారులకు విన్నవించిన ప్రజాప్రతినిధులు.

పాములపాడు మే-10 రిపబ్లిక్ న్యూస్:-

పాములపాడులోని, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ- టీ.సరోజినీ వర్దినియా అధ్యక్షతన ఎంపీడీవో-ఎస్.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో వాడివేడిగా సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్ డిఈ-శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మండలంలో లెట్రిన్ బాత్రూంలో లేని వాళ్ళు దరఖాస్తు చేసుకొని కట్టుకోవాలని అన్నారు. మండలంలో ఉన్న 5 పాత ఆర్వో ప్లాంట్లు పునరుద్ధరిస్తున్నామని, పాములపాడు కి కొత్తగా ఒక ఆర్ ఓ ప్లాంట్ మంజూరు అయిందని అన్నారు. ఎంపీపీ-1 బండ్లమూరి. వెంకటేశ్వర్లు ఆర్డబ్ల్యూఎస్ డిఇ తో మాట్లాడుతూ మా భానుముక్కల గ్రామానికి వచ్చే నీళ్లు పచ్చగా వస్తున్నాయని, మంచినీళ్లు పంపిణీ చేయమని కోరారు. అదేవిధంగా మండల కో ఆప్షన్ మెంబర్ సయ్యద్.ముర్తుజావలి మాట్లాడుతూ ఎస్సీ కాలనీకి ఒక నీళ్ల ట్యాంకు, బీసీ, ఇతర కాలనీలకు కలిపి ఒక నీళ్ల ట్యాంకు ఉన్నదని, కే.జీ.రోడ్డు ఇవతల ఉన్న చెలిమిళ్ళ రస్తాలోని మైనార్టీ కాలనీకి, మరియు ఏపీఎస్ఆర్ కాలనీకి కలిపి ఒక నీళ్ల ట్యాంకును మంజూరు చేయాలని కోరడం జరిగింది. తహసిల్దార్ జి.సుభద్రమ్మ మాట్లాడుతూ ఈనెల చివరి వరకు కొత్త రేషన్ కార్డుల కొరకు దరఖాస్తు చేసుకోవాలని, పాత వాటిలో మార్పులు చేర్పులకు కూడా అవకాశం ఉందని అన్నారు. అగ్రికల్చర్ ఏఈఓ-మద్దిలేటి మాట్లాడుతూ పాములపాడు మండలానికి సంబంధించి 11 వందల కౌలు రైతులు ఉన్నట్లు గుర్తించామన్నారు. రైతులకు ట్రాక్టర్ సామాన్లు అనగా గొర్రు, రోటవేటర్, తదితర పరికరాలు సబ్సిడీ కింద ప్రభుత్వం అందిస్తుందని రైతులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎవరో పంపించారు. వెటర్నరీ అధికారి మాట్లాడుతూ మండలంలో మూడు పశు వైద్యశాలలు ఉన్నాయని అన్నారు. ఇప్పటివరకు 13 పశు వైద్య శిబిరాలు నిర్వహించామని, ప్రతి ఇంట్లో 10 పశువులకు బీమా చేసుకోవచ్చని, ఒక్కో పశువుకు 150

రూపాయలు ప్రకారం ఇన్సూరెన్స్ కట్టుకుంటే 30 వేల దాకా నష్టపరిహారం అందుతుందన్నారు. సెరికల్చర్ అధికారి ప్రసాద్ మాట్లాడుతూ మల్బరి సాగు చేసుకునే రైతులకు ఒక ఎకరాకు 22వేల ప్రకారము ప్రభుత్వం ఆర్థిక సహకారం అందిస్తుందన్నారు. వెలుగు ఏపిఎం-ఏ.ఉమామహేశ్వరి మాట్లాడుతూ మండలంలో 1075 పొదుపు గ్రూపులు ఉన్నాయని, 32 గ్రామ సంఘాలు ఉన్నాయన్నారు. పొదుపు మహిళలకు వ్యాపారాలకు లోన్లు ఇప్పిస్తామన్నారు. ఎంజిఎన్ఆర్ఈజిఎస్ ఏపీవో- అలివేలు మంగమ్మ ఉపాధి హామీ పథకంలో మొక్కలు నాటుకోవడానికి ప్రతిపాదనలు చేస్తున్నామని అన్నారు. ఎంఈఓ- బాలాజీ నాయక్ మాట్లాడుతూ రుద్రవరం గ్రామంలో నేషనల్ హైవే లో ఎలిమెంటరీ స్కూల్ పోయిందని, పాఠశాల బిల్డింగ్ కట్టడానికి గ్రామంలోని దాతలు ముందుకు వచ్చి స్థలాన్ని కేటాయించాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ సూపర్వైజర్ అన్నమ్మ మాట్లాడుతూ గర్భవతులు ప్రభుత్వ వైద్యశాలలో డెలివరీ చేసుకుంటే 6వేల రూపాయలు ప్రభుత్వం ఆర్థిక సహాయం ఇస్తుందన్నారు. విద్యుత్ శాఖ ఏఈ-రఫీ సూర్య ఘర్ యోజన గురించి మాట్లాడడం జరిగింది. ఏఈ తో ఇస్కాల గ్రామ సర్పంచ్ మౌలాలి మాట్లాడుతూ అదనపు ట్రాన్స్ఫార్మర్లు, స్తంభాలు మంజూరు చేయాలని, ఇవి లేని కారణంగా గ్రామపంచాయతీ బోర్లు కాలిపోతున్నాయని అన్నారు. మరియు పాములపాడులో, ఎస్సీ కాలనీకి విద్యుత్ స్తంభాలు వేసి, కనెక్షన్ ఇవ్వాలని కోరారు. హౌసింగ్ డిపార్ట్మెంట్ అధికారి మాట్లాడుతూ బిల్డింగ్ కొరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ లకు రిజర్వేషన్ ప్రకారం అదనంగా ప్రభుత్వం ఆర్థిక సహకారం ఇస్తుందన్నారు. ఐసిడిఎస్ అడిషనల్ సిడిపివో- మంగపల్లి మాట్లాడుతూ మండలంలో 51 అంగన్వాడి కేంద్రాలు ఉన్నాయన్నారు. కిశోర వికాసం కార్యక్రమం ద్వారా బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన సదస్సులు ప్రతి చోట నిర్వహిస్తున్నామన్నారు. మండలంలో సొక్కం అంగన్వాడీల కింద బానకచర్ల, మిట్టకందాల వంటి ఆర్ కేంద్రాలకు ప్రకృతి వ్యవసాయం ద్వారా కూరగాయలు పండించడానికి పదివేల రూపాయలు ఆర్థిక సహకారం అందించడం జరిగిందన్నారు. హార్టికల్చర్ అధికారి చందన ప్రభుత్వ పథకాల గురించి రైతులకు అవగాహన కల్పించారు. పి ఆర్ జెఈ- బి.వి.ఎస్.రాఘవేంద్రప్రసాద్ అభివృద్ధి కార్యక్రమాల గురించి తెలియజేశారు. ఇరిగేషన్ డిపార్ట్మెంట్ నుండి కే.సి.కెనాల్ ఏఈ నీటిపారుదల గురించి అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా రోడ్ల భవనాల శాఖ, ప్రభుత్వ శాఖల అభివృద్ధి నివేదికల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వేంపెంట గ్రామ సర్పంచ్ వై.మాణిక్యమ్మ, పాములపాడు గ్రామ సర్పంచ్ మేకల.భాగ్యమ్మ, పాములపాడు పంచాయతి కార్యదర్శి పి.నాగ శేషులు, తుమ్మలూరు గ్రామ సర్పంచ్ ప్రసాదరావు, మిట్టకందాల గ్రామ సర్పంచ్ చింతల. నారాయణ, చెలిమిళ్ళ పంచాయతీ కార్యదర్శి కృష్ణప్రియ, ఎంపీడీవో కార్యాలయ ఏఓట-గాయత్రి, ఈఓఆర్డి-ఎస్.వెంకటరంగ నాయక్, సీనియర్ అకౌంటెంట్ సి. రాముసుబ్బయ్య, స్వచ్ఛభారత్ ఎంసీ-చెంచయ్య, మద్దూరు ఎంపిటిసి- ఎస్.జబీర్ అహ్మద్, ఎంపీటీసీ-కలబండి.రమాదేవి, విద్యుత్తు లైన్మెన్ నాగిరెడ్డి, పంచాయతి కార్యదర్శి సలాం, చెలిమిల్ల గ్రామ సర్పంచ్ చంద్రారెడ్డి, రుద్రవరం గ్రామ సర్పంచ్ వి.రామస్వామి, ఎంపీటీసీలు, గ్రామ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కిడ్నీలు దానం చేసిన తల్లులకు ఘనంగా సత్కారం

అమ్మ ఇచ్చిన రెండో జీవితం -ఏఐఎన్‌యూలో విభిన్నంగా మాతృదినోత్సవం

కర్నూలు హాస్పిటల్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మే 10)

అమ్మ అంటేనే త్యాగానికి, అంతులేని ప్రేమకు మరోపేరు. అలా త్యాగం చేసి.. తమ కిడ్నీలను తమ పిల్లలకు దానం చేసిన కొంతమంది తల్లులను ఏషియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ (ఏఐఎన్‌యూ)లో మాతృదినోత్సవం సందర్భంగా ప్రత్యేకంగా సత్కరించారు. అమ్మ ఇచ్చిన రెండో జీవితం పేరుతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఒకసారి కకుండా, రెండోసారి పిల్లలకు జన్మనిచ్చిన తల్లులను గౌరవించారు. మాతృదినోత్సవాన్ని ఏఐఎన్‌యూ ఈ సంవత్సరం మరింత పవిత్రంగా చేసింది. తమ పిల్లల జీవితాలు కాపాడేందుకు తమ కిడ్నీలు దానం చేసిన తల్లుల గాథలను ఆస్పత్రి ద్వారా అందరికీ పంచింది. ఈ కార్యక్రమంలో వైద్యులు, రోగులు, వారి కుటుంబసభ్యులు అందరూ కలిసి పాల్గొన్నారు. కిడ్నీ మార్పిడి తర్వాత పూర్తిగా కోలుకున్న గ్రహీతలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వాళ్లంతా తమ జీవితాలను తల్లులు ఎలా సమూలంగా మార్చేశారో, అంతకుముందు తాము అనారోగ్యంతో ఎంత ఇబ్బంది పడ్డామో తడిగుండెతో వివరించారు. ఈ సందర్భంగా ఏఐఎన్‌యూ మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ కన్సల్టెంట్ యూరాలజిస్ట్ డాక్టర్ సి.మల్లికార్జున మాట్లాడుతూ, "అవయవదానం అనేది ఒక వ్యక్తి వేరేవారికి చేయగలిగిన అతి గొప్పదానం. అది నిస్వార్థగుణానికి తార్కాణం. ఈ తల్లులు కేవలం పిల్లలను కని, పెంచడమే కాదు.. వాళ్లకు రెండోసారి జీవితం ఇచ్చారు. ఈ అద్భుతమైన త్యాగమూర్తులను మనం సన్మానించుకుంటున్నాం. ఇలాంటి అవయవదానాల్లో, ముఖ్యంగా తల్లి నుంచి వచ్చినప్పుడు కిడ్నీలు ఎక్కువకాలం పనిచేస్తాయి. బాగా సన్నిహితుల నుంచి

రావడంతో శరీరం వాటిని తిరస్కరించే అవకాశాలు తక్కువ. రోగులు త్వరగా కోలుకుని, తమ పనులు చేసుకోగలరు" అని చెప్పారు. సీనియర్ కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ ఎం.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, "మాతృదినోత్సవం రోజున ప్రపంచవ్యాప్తంగా తల్లులను గౌరవించుకుంటారు. ఈరోజు మనం దీన్ని విభిన్నంగా చేసుకుంటున్నాం. ఈ సన్మానం అనేది మనకు ఎప్పటికీ స్ఫూర్తినిచ్చే ఈ తల్లుల అపూర్వ త్యాగానికి చిన్న నూలుపోగు లాంటిది" అన్నారు. సీనియర్ కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్, నెఫ్రాలజీ విభాగాధిపతి డాక్టర్ పి.ఎస్. వలి మాట్లాడుతూ, "తమ పిల్లలకు నిస్వార్థంగా తమ సొంత కిడ్నీలు దానం చేసి, వారి ప్రాణాలు రెండోసారి నిలబెట్టిన తల్లులను ఈ మాతృదినోత్సవాన మనం గౌరవించుకుంటున్నాం. తమపిల్లల పట్ల అపార ప్రేమాభిమానాలు చూపించడంతో పాటు, వారికి.. వారి కుటుంబాలకు బంగారు భవిష్యత్తును వీరు అందించారు. వారి త్యాగం తల్లీబిడ్డల మధ్య ఉండే అపురూపమైన బంధానికి, ప్రేమకు ఉండే శక్తికి ఒక నిదర్శనం. వారి అసాధారణ బలం, నిబద్ధతను ఎంతగానో కొనియాడుతున్నాం" అని తెలిపారు. మాతృప్రేమకు ఉన్న బలాన్ని తాజా పరిశోధన మరోసారి తెలిపింది: పిల్లలకు కిడ్నీలు దానం చేయడంలో తల్లులే ముందు ఉంటున్నారు. పిల్లల కిడ్నీమార్పిడి కేసులలోనూ ఇదే ఎక్కువగా కనిపిస్తోంది. పిల్లలకు, తల్లులకు రోగనిరోధకశక్తి పరంగా ఉండే సానుకూలత, సంరక్షణ బాధ్యతలు, పిల్లల కోసం ఏమైనా చేయడానికి సిద్ధపడే భావోద్వేగం.. వీటన్నింటి వల్ల తల్లులు ఇవ్వడమే మంచిది. ఏఐఎన్‌యూలో జరిగే కిడ్నీ మార్పిడుల్లో మూడోవంతు దాతలు తల్లులే అవుతున్నారు.

ఈ సంబరాల్లో ఏఐఎన్‌యూ వైద్య నిపుణులు - సీనియర్ కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్ (బంజారాహిల్స్) డాక్టర్ శ్రీకాంత్ గండ్రపల్లి, సీనియర్ కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్ (బంజారాహిల్స్) డాక్టర్ సుజీత్ రెడ్డి, సీనియర్ కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్ (హైటెక్ సిటీ) డాక్టర్ క్రాంతికుమార్, కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్ (దిల్‌సుఖ్‌నగర్) డాక్టర్ అనూష గుడిపాటి తదితరులు పాల్గొన్నారు.

రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

ఆదివారం 11 మే 2025

కాకినాడ ఐడిఎ ఆధ్వర్యాన ప్రపంచ "లూపస్ "దినోత్సవం.

కాకినాడ జిల్లా ప్రతినిధి మే 10 రిపబ్లిక్ న్యూస్

స్థానిక నాగమల్లి తోట వద్ద ఉన్న శ్రీసత్య దంత వైద్యశాల సమావేశ మందిరంలో కాకినాడ ఐడిఎ ఆధ్వర్యంలో"ప్రపంచ లూపస్ దినోత్సవం" సంధర్భంగా విద్యార్థుల కు లూపస్ వ్యాధి పట్ల అవగాహన కల్పించారు. ఈ సంధర్భంగా కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ"లూపస్ నివారణలేని వ్యాధి అని,దీనిని సిస్టమిక్ లూపస్ ఎరిథమెటోసిస్ (ఎస్ఎల్ఈ) అని కూడా అంటారని లూపస్ అనేది మన వ్యాధి నిరోధక వ్యవస్థ మనపైనే దాడి చేయడం వల్ల వచ్చే జబ్బు అని ఇది దీర్ఘకాలిక అంటువ్యాధి అని అలసట, నీరసం, కీళ్లలో వాపు, తరచూ తలనొప్పి అని,అలాగేలూపస్ ఉన్న చాలా మందికి చర్మం మరియు శ్లేష్మ పొరలను (శరీర భాగాల లైనింగ్) ప్రభావితం చేసే లక్షణాలు ఉంటాయని ముఖ్యంగా, ముఖం మీదట సీతాకోకచిలుక ఆకారపు దద్దుర్లునోటి లోపల మరియు ముక్కు పుండ్లు,జుట్టు

రాలడం ఈ లూపస్ వ్యాధి లక్షణాలని తెలిపారు.లూపస్ వ్యాధికి కారణం వ్యాధి నిరోధక శక్తిని అందించే కణాలపై అంతర్గత దాడి అని, అయితే మిగతా ఆటో ఇమ్యూన్ వ్యాధులకు లూప్సకు తేడా ఉందని మిగిలినవన్ని ఏదో ఒక అవయానికి పరిమితమైతే లూపస్ మాత్రం శరీరంలోని చాలా వ్యవస్థలకు విస్తరిస్తుందని,లూపస్ రోగుల్లో అత్యధిక శాతం మహిళలు ఉంటారని, 17 నుంచి 45 ఏళ్ల వయస్సు ఉన్న వారికి ఇది సోకే ప్రమాదమెక్కువని తెలిపారు. డా ఎస్ స్వరూప్ మాట్లాడుతూ"లూపస్‌లో లక్షణాల తీవ్రతరం వివిధ కారణాల వల్ల ప్రేరేపించబడుతుందని,అవి కొన్ని ఆహారాలు, మందులు మరియు రసాయనాలు, ఒత్తిడి,గర్భం,ఎ ‿ర్మోన్లు,సూర్యరశ్మి ,వైరల్ మరియు బాక్టీరియల్ ఇన్ఫెక్షన్లు అని అన్నారు.లూపస్ చికిత్స యొక్క ప్రధాన లక్ష్యం శరీరంలో మంటను తగ్గించడం మరియు జీవన నాణ్యతను మెరుగుపరచడం. లూపస్‌కు చికిత్స లేదు, కానీ దానిని నిర్వహించడానికి మందులు అందుబాటులో ఉన్నాయి.శారీరకంగా చురుకుగా ఉండటం మరియు జీవనశైలిలో మార్పులు చేసుకోవడం కూడా మీ లక్షణాలను నిర్వహించడంలో మీకు సహాయపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో కాకినాడ ఐడిఎ సభ్యులు, విద్యార్థులు, పాల్గొన్నారు

జిల్లా వ్యాప్తంగా స్క్రాప్ దుకాణాలపై ఆకస్మిక దాడులు.

భారీ ఎత్తున లభ్యమైన రాగి, వాహనాలు, మోటర్లు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్

ఆదిలాబాద్ జిల్లా మే 10 (రిపబ్లిక్ న్యూస్): -

ఆదిలాబాద్ జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా రూపుమాపాలనే ఉద్దేశంతో జిల్లాలు ఏకకాలంలో 35 బృందాల చేత పది మండలాలలో స్క్రాప్ దుకాణాలపై మూకుమ్మడిగా తనిఖీల నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ మాట్లాడుతూ దొంగతనం కాబడ్డ వస్తువులను స్క్రాప్ దుకాణాలు ఎలాంటి పరిస్థితుల్లోనూ కొనవద్దని కొన్న వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేయబడతాయని హెచ్చరించారు. ఆదిలాబాద్ వన్ టౌన్, టూ టౌన్, మావల, బేల, ఇంద్రవెల్లి, ఇచ్చోడా, గుడిహత్నూర్, నేరడిగొండ నార్నూర్ బోథ్ ఏకకాలంలో స్క్రాప్ దుకాణాలలో జిల్లా పోలీసు బృందాలు తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. 13 స్క్రాప్ దుకాణాల వద్ద పలు వస్తువులు లభ్యమైనట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. లభ్యమైన షాపులపై ఆయా పోలీస్ స్టేషన్ల నందు కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. దొంగలించిన బడ్డ సరుకును వస్తువులను వాహనాలను రాగి లాంటి లోహాలను కొన్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వీర జవాను మురళి నాయక్ ఘనంగా నివాళి

-ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, ఏపీ మహిళా సమాఖ్య,

కర్నూలు ప్రతినిధి మే 10(రిపబ్లిక్ న్యూస్)

ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, ఏపీ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఘనంగా నివాళి అర్పించారు ముందుగా కర్నూల్ కలెక్టర్ కార్యాలయం ముందు వీర జవాన్ మురళి నాయక్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించారు ఈ కార్యక్రమానికి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు రామకృష్ణారెడ్డి , ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు పాల్గొని వీర జవాన్ మురళి నాయక్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు అనంతరం రామకృష్ణారెడ్డి, శ్రీనివాసులు మాట్లాడుతూ పాకిస్తాన్ ఉగ్రవాదులు జమ్ము కాశ్మీర్ లోని పహల్గమ్ పర్యాటకులు పై కలుపులు జరిపి 26 మంది అమాయక ప్రజల ప్రాణాలు తీసుకోవడం పిరికిపందల చర్యలు ఉగ్రవాదాన్ని అంతం చేయడానికి భారత ప్రభుత్వం ఆపరేషన్ సింధూరం ద్వారా పాకిస్తాన్ భూభాగంలోని ఉగ్రవాదుల స్థావరాలను నేలమట్టం చేసిందని ఉగ్రవాదులను అంతం చేయడానికి పాకిస్తాన్ భారత్ కు సహకరించాల్సింది పోయి

ఉగ్రవాదులకు మద్దతును ఇచ్చే విధంగా బార్డర్ లో కాల్పులకు తెగబడితే పాకిస్తాన్ తో విరోచితగా పోరాడి అనంతపూర్ జిల్లాకు చెందిన జవాన్ మురళి నాయక్ అమరుడు అయ్యాడని జవాన్ మరణానికి కారణమైన పాకిస్తాన్ కి తగిన గుణపాఠం చెప్తామని పాకిస్తాన్ ను హెచ్చరించారు వీర జవాన్ కుటుంబాని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నగర అధ్యక్ష కార్యదర్శులు నాగేంద్రమ్మ, భారతి, నగర నగర నాయకురాలు మునెమ్మ, సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు నాగరాజు కుమారు ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు నాగరాజు నగర నాయకులు శ్రీకాంత్, బాబ్జి, నాగేశ్వరరావు, కళాకర్, రంగన్న, రాజ్ కుమార్, బాబయ్య , ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్ష కార్యదర్శులు అభి, అశోక్, నగర నాయకులు రాము, చంద్ర, అఖిల్ తదితరులు పాల్గొన్నారు

కోరమండల్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ

కాకినాడ జిల్లా ప్రతినిధి మే 10 రిపబ్లిక్ న్యూస్ : రమణయ్యపేట అడబాల ట్రస్ట్ కార్యాలయంలో కోరమండల్ మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రాణాంతక వ్యాధిగ్రస్తులకు నిత్యవసర సరుకులు పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా సంఘ కోశాధికారి శ్రీదేవి మాట్లాడుతూ తమ సంఘ అధ్యక్షురాలు వెంకట దుర్గావతి సూచనల మేరకు ప్రతి నెల ప్రాణాంతక వ్యాధిగ్రస్తులకు నిత్యవసర సరుకులు అందజేస్తున్నామన్నారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రతినిధి జి. కృష్ణమోహన్ మాట్లాడుతూ పుణ్య కర్మల ద్వారా పవిత్రతను పొందడానికి గాను ప్రతి ఒక్కరూ సమాజ సేవకు అంకితం కావాలని అన్నారు. ఫలితం మీద లేనిపోని ఆశలు ,ఊహలు పెంచుకోకుండా త్రికరణ శుద్ధిగా మంచి పనులు చేస్తే సత్ఫలితం తప్పక లభిస్తుందని కృష్ణమోహన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో శాంతి, మాధవి లత, పద్మ ,దీపిక , అడబాల రత్న ప్రసాద్, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, ఓం నమశివాయ, కుమార యాదవ్, రేలింగి బాపిరాజు , తదితరులు పాల్గొన్నారు.

జగ్గంపేట, గండేపల్లిలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణా కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు

కాకినాడ జిల్లా ప్రతినిధి మే 10 రిపబ్లిక్ న్యూస్



జగ్గంపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోనూ, గండేపల్లి వెలుగు భవనంలోనూ ఆంధ్ర ప్రదేశ్ వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాలను జగ్గంపేట ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూప్రారంభించారు. గండేపల్లి లో జరిగిన కార్యక్రమానికి ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి మహిళ పారిశ్రామికవేత్తగా ఎదగాలని ఇదే కూటమి ప్రభుత్వం విధానమని తెలిపారు. ప్రభుత్వం మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని ప్రతి ఒక్క మహిళ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.మూడు నెలలపాటు శిక్షణ వారందరికీ ఉచితంగా కుట్టు మిషన్ ఇచ్చి వారికి ఉపాధి కల్పించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్, బిజెపి దాట్ల కృష్ణ వర్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్ కుమార్, ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు, ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్తకొండ బాబు, పరిమి బాబు, కందుల చిట్టిబాబు, కన్నబాబు, ఘూజింగం సత్తిబాబు, పాలచర్ల నాగేంద్ర చౌదరి, రేఖ బుల్లి రాజు, చలగళ్ల దొరబాబు, పైడిపాల సూరిబాబు, బొల్లం రెడ్డి రామకృష్ణ, సర్పంచులు అడబాల ఆంజనేయులు, బుసాల విష్ణుమూర్తి, శిలామంతుల వీరబాబు, సర్వసిద్ధి లక్ష్మణరావు, దాపర్తి సీతారామయ్య, జగ్గంపేట, గండేపల్లి ఎంపీడీవోలు, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

వాట్సప్ స్క్రీన్ మెసేజ్ పట్ల జాగ్రత్త వహించాలి

- పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్

**కాకినాడ ప్రతినిధి
మే 10 రిపబ్లిక్ న్యూస్**

పిఠాపురం నియోజకవర్గ ప్రజలకు పోలీసుల విజ్ఞప్తి. పిఠాపురంలోని నియోజకవర్గ ప్రజలకు గత రెండు రోజులు కాలం నుంచి అమరావతి సచివాలయం నుంచి ఆఫీసర్ల పేరుతో పలు నెంబర్ల నుండి ఫోన్ చేసి గత సంవత్సరం అమ్మబడి రాకపోతే ఈ సంవత్సరం అమ్మఒడి డబ్బులు పడతాయని మరియు చేయూత డబ్బులు వస్తాయని వాట్సాప్ స్క్రీన్ షేరింగ్ ద్వారా ప్రజలను మోసం చేసి వారి వద్ద నుండి డబ్బులు కాజేయడం చేస్తున్నారు. పై విధంగా ఎవరైనా డబ్బులు పోగొట్టుకున్నట్లయితే వెంటనే 1930 నంబర్ కు %ఝఅశ్రీ% చేసి సైబర్ క్రైమ్ వారికి సంప్రదించి వారికి వివరాలు ఇచ్చి వెంటనే దగ్గర లో ఉన్న పోలీస్ స్టేషన్కు సమాచారం ఇవ్వవలెను. ఇటువంటి ఫేక్ కాల్స్ కి రెస్పాండ్ అవకుండా ఉండాలని ప్రజలకు సిఐ పిఠాపురం మరియు పిఠాపురం టౌన్ పోలీస్ సిబ్బంది కలిసి ఉప్పాడ రోడ్డు సెంటర్లోని పబ్లిక్ మీటింగ్ ద్వారా ప్రజలకు సైబర్ నేరస్థుల మాటలు నమ్మి వారి అకౌంట్లో డబ్బులు పోగొట్టుకోకూడదని వారిని అప్రమత్తంగా ఉండవలెనని ఎవరికైనా ప్రభుత్వ పథకాలలో గాని ఈ అకౌంట్ విషయాలలో గాని ఎటువంటి సమస్యలు ఉన్న దగ్గరలో ఉన్న సచివాలయాలను మరియు సంబంధిత బ్యాంకులు వద్దకు వెళ్లి వారి సమస్యను పరిష్కరించుకోవాలని తెలియజేయడమైనది.

మెట్టుపల్లి గ్రామంలోని శ్రీ భూలక్ష్మిచెన్నకేశవ స్వామి

పూజలో పాల్గొన్న కాటసాని బ్రదర్స్



అవుకు, మే,10,రిపబ్లిక్ న్యూస్ అవుకు మండలం మెట్టుపల్లి గ్రామం లోని శ్రీ భూలక్ష్మి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి తిరు కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన బనగానపల్లె నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి గారు, నంద్యాల జిల్లా వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షులు మరియు పాణ్యం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి గారు, ఆవుకు మండల వైఎస్ఆర్ పార్టీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి గారువైఎస్ఆర్సీపి అవుకు మండల యువజన అధ్యక్షులు మోరం నర్సిరెడ్డి , జగదీశ్, కృష్ణరెడ్డి,ఉపేంద్ర రెడ్డి, వెంకటేష్ ప్రహల్లాద ,వంటి తదితరులు పాల్గొన్నారు

అవుకు తిరుణాల సందర్భగా చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా సాంస్కృతిక కార్యక్రమాలు

అవుకు ,మే,10 రిపబ్లిక్ న్యూస్

అవుకు శ్రీ భూ లక్ష్మీ చెన్నకేశవ స్వామి తేరు నిర్వాహకులు చల్లా విఙ్ఞేశ్వర రెడ్డి గారిచే నిర్వహించే కార్యక్రమాలు 11 తేదీ ఉదయం 8 గంటలకు కలశము నిర్వహించు కార్యక్రమం జరుగును15 తేదీ సాయంత్రం 4 గంటల నుండి సన్నాయి నాదస్వరం మరియు మంగళ వాయిద్యాలు కేరళ డ్రమ్స్ వంటి సాంస్కృతిక కార్యక్రమాల నడుమ స్వామి వారి నూతన రథోత్సవం పుష్పాలంకరణ విద్యుత్ దీపాలంకరణ సందడిగా నిర్వహించబడుతుంది16 తేదీ సాయంత్రం నాలుగు గంటలకు తేరు వెనుకకు లాగు రోజున సాంస్కృతిక కార్యక్రమాలు కోలాహలంగా అంగరంగ వైభవంగా ఈ కార్యక్రమం నిర్వహించబడును

భూ లక్ష్మి చెన్నకేశవ స్వామి దర్శించుకున్న

బీసీ జనార్ధన్ రెడ్డి దంపతులు

అవుకు, మే,10, రిపబ్లిక్ న్యూస్ బనగానపల్లె నియోజకవర్గం అవుకు గ్రామంలో పురాతన శ్రీభూ లక్ష్మీ చెన్నకేశవ స్వామి తిరుణాల మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర రోడ్ల మరియు భవనాల పెట్టుబడుల మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి బిసి ఇంద్రమ్మ వారికి ఆలయం మర్యాదల ప్రకారం ఆలయ కమిటీ స్వాగతం పలికారు స్వామివారి కల్యాణ మహోత్సవ అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వాదాలు అందించి స్వామివారి తీర్థప్రసాదాలు మంత్రిగారికి అందజేసిన ఆలయ అర్చకులు

మే 31 న జరిగే ఛలో సిద్దేశ్వరం సభను విజయవంతం చేయండి.

నంద్యాల మే 10 (రిపబ్లిక్ న్యూస్) :
ఏపీ అంటే అమరావతి.. పోలవరమే కాదు...ఇది అందరిప్రదేశ్ అని రాయలసీమ సాగునీటి సాధన సమితి ఉపాధ్యక్షులు వై.యన్.రెడ్డి స్పష్టం చేశారు. రాయలసీమ సాగునీటి సాధన సమితి ఆద్వర్యంలో మే 31 న నిర్వహిస్తున్న ప్రజా బహిరంగ సభ ప్రచార కార్యక్రమాలలో భాగంగా శిరువెల్ల మండలం యర్రగుంట్ల గ్రామంలో మండలంలోని వివిధ గ్రామాల రైతులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వై.యన్.రెడ్డి మాట్లాడుతూ.. పట్టిసీమ పూర్తయితే శ్రీశైలం నీళ్ళన్నీ రాయలసీమకే ఇస్తామన్న పాలకుల హామీ ఏమైందని ప్రశ్నించారు. అమరావతి కేంద్రంగా వేలకోట్లు ఖర్చుపెడుతున్న ప్రభుత్వం మరమ్మత్తులు నోచుకోక శిథిల విగ్రహాలుగా నిలిచిన రాయలసీమ ప్రాజెక్టులకు నిధులు మంజూరు చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. విజయవాడలో కృష్ణానది యాజమాన్య బోర్డును ఏర్పాటు చేయాలన్న ప్రభుత్వ నిర్ణయం పట్ల రాయలసీమ సమాజం ఆగ్రహం వ్యక్తం చేస్తోందనీ...కృష్ణా నదీ జలాల నిర్వహణలో అత్యంత కీలకమైనది శ్రీశైలం ప్రాజెక్టు అనీ.. మరి కెఆర్ యంబి కర్నూలులో ఏర్పాటు చేయకపోవడంపై ప్రభుత్వానికి ఉన్న అభ్యంతారాలు ఏమిటో రాయలసీమ సమాజానికి ప్రభుత్వం సమాధానం

చెప్పాలని డిమాండ్ చేశారు. రాయలసీమలో మరమ్మత్తులకు నోచుకోక అస్తవ్యస్తంగా ఉన్న డిస్ట్రిబ్యూటరీస్, పంట కాలువల నిర్వహణ కోసం కేవలం 1500 కోట్లు కేటాయిస్తే వచ్చే ఖరీఫ్ సీజన్ కు పది లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరంది పదివేల కోట్ల రూపాయల వ్యవసాయ ఉత్పాదన వస్తుందనీ ప్రభుత్వానికి అనేక రూపాలుగా నివేదించామనీ అయినా ప్రభుత్వంలో చలనం రావడం లేదని రాయలసీమ పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి ఇది ఉదాహరణ కాదా అని ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో మన సాగునీటి హక్కులు సాధించుకునే దిశగా, ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చేలా సిద్దేశ్వర అలుగు ప్రజా శంఖుస్థాపన వార్షికోత్సవం సందర్భంగా సంగమేశ్వరంలో ప్రజా బహిరంగసభను నిర్వహిస్తున్నామని ప్రజలందరూ ఈ సభలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.
ఈ సమావేశంలో సమితి కార్యవర్గసభ్యులు భాస్కర్ రెడ్డి, మనోజ్ కుమార్ రెడ్డి, కమతం జయరామిరెడ్డి, లక్ష్మీప్రసాద్, సుబ్బారెడ్డి, మోహన్, శ్రీనివాసరెడ్డి మరియు యర్రగుంట్ల, పేరూరు, వెంకటాపురం, గుంప్రమానుదిన్నె, కోటపాడు, వనికిందిన్నె గ్రామాల రైతులు పాల్గొన్నారు.

కేంద్ర ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నరహరి విశ్వనాధ్ రెడ్డి నియామకం

- ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డిలకు ధన్యవాదములు తెలిపిన నరహరి విశ్వనాధ్ రెడ్డి

నంద్యాల, మే 10, రిపబ్లిక్ న్యూస్ ::
విధేయులకు, అనుచరులకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డిలు భరోసా ఇస్తారన్న వాటికీ నరహరి విశ్వనాధ్ రెడ్డికీ కేంద్ర ప్రభుత్వంలో కీలక పదవి రావడమే నిదర్శనం. ఏడాది క్రితం జరిగిన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరుపున నంద్యాల అసెంబ్లీ ఎన్నికలలో విజయం కోసం పని చేసిన టీడీపీ యువనేత, మాజీ కౌన్సిలర్ నరహరి విశ్వనాథరెడ్డికి ఆంధ్ర ప్రదేశ్ నుంచి కేంద్ర ఫుడ్ కార్పొరేషన్ మెంబర్ గా నియమిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. శనివారం జారీ చేసిన ఉత్తర్వులు లలో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సిఫార్సు మేరకు ఈ కీలకమైన పదవి లభించినట్లు తెలిపారు. నరహరి విశ్వనాథరెడ్డి తెలుగు దేశంలో వివిధ పదవులతో పాటు నంద్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో కౌన్సిలర్ గా పని చేశారు. గత ఎన్నికలలో మంత్రి ఎన్ ఎం డి ఫరూక్, బైరెడ్డి శబరిల విజయం కోసం కృషి చేశారు. నంద్యాల జిల్లా లో మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ముఖ్య వర్గీయుడు గా, నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఎంపీ కార్యాలయం ఇంచార్జి గా పనిచేస్తున్నారు. విశ్వనాధ్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ ఎంపి డాక్టర్ బైరెడ్డి శబరమ్మకు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి లకు ధన్యవాదములు తెలుపు తున్నానన్నారు. నాకు లభించిన పదవి కి న్యాయం చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. నరహరి విశ్వనాధ్ రెడ్డి కి కేంద్ర ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమించడం పట్ల నంద్యాల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, బైరెడ్డి అభిమానులు హర్షం వ్యక్తం చేసి మిఠాయిలు పంచిపెట్టారు.

కేంద్ర ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నరహరి విశ్వనాధ్ రెడ్డి

విస్తృతంగా విజిబుల్ పోలీసింగ్

గడచిన 24 గంటల్లో మద్యం సేవించి వాహనాలు నడిపిన 30 మంది పై కేసు

బహిరంగంగా మద్యం సేవించిన 61 మందిపై కేసులు నమోదు

అనుమానితుల వేలిముద్రాలను పరిశీలిస్తున్న పోలీసులు, సీసీఎస్ టీమ్ బృందాలు

శాంతిభద్రతల నియంత్రణ, రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలపై అవగాహన

నంద్యాల క్రైం, మే 10, (రిపబ్లిక్ న్యూస్):
జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం, మద్యం, ఇసుక, గంజాయి ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణా జరుగకుండా నియంత్రించుటకు, శాంతిభద్రతల పరిరక్షణ కొరకు ప్రతిరోజు క్రమం తప్పకుండా విజిబుల్ పోలిసింగ్ నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా 24 గంటల్లో జిల్లావ్యాప్తంగా వారి వారి పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీసు అధికారులు సిబ్బంది విస్తృతంగా వాహనాల తనిఖీలు నిర్వహించడంతోపాటు అనుమానితుల వేలిముద్రలను

పరిశీలించడం జరుగుతుంది. నేర నియంత్రణ శాంతిభద్రతల పరిరక్షనే లక్ష్యంగా విజిబుల్ పోలిసింగ్ లో భాగంగా చట్ట విరుద్ధంగా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం నేరమని తెలియజేస్తూ గడిచిన 24 గంటల్లో జిల్లా వ్యాప్తంగా మద్యం సేవించి వాహనాలు నడిపిన 30 మందిపై కేసులు నమోదు చేయడంతో పాటు బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించిన 61 మంది పై కేసు నమోదు చేయడం జరిగింది. జిల్లా పోలీసులు రోడ్డు ప్రమాదాలపై విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నా మోటార్ వాహన చట్టాన్ని ఉల్లంఘించిన 239 మందిని కనుగొని వారికి 202712/- రూపాయలను జరిమానా విధించడం జరిగింది. జిల్లాలో శాంతిభద్రతల నియంత్రణ, సైబర్ క్రైమ్ నేరాల నియంత్రణ కొరకు వివిధ పోలీసు స్టేషన్ ల పరిదిలో గ్రామాలు, పట్టణాలలో పోలీసు అధికారులు గ్రామసభలు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కార్యాక్రమాలు ఏర్పాటు చేసి సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడి మోసపోవద్దని, మీయొక్క వ్యక్తిగత వివరాలు అనగా ఓటీపి, బ్యాంక్ వివరాలు, ఫోటోలు ,అధార్ వివరాలు మొదలగునవి ఎవ్వరికీ పంపరాదని, ఎవరైనా మోసపోతే 1930 నెంబర్ కి లేదా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్సైబర్ క్రైమ్ ప్రభుత్వ వెబ్సైట్లో గానీ, మీ దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ కి వెళ్ళి గాని ఫిర్యాదు చేయాలని తెలియజేశారు. ప్రజల జీవితాలను నాశనం చేసే చట్ట వ్యతిరేక కార్యకలాపాలైన మట్కా ,జూదం మొదలగు వాటి నియంత్రణకు నిఘా ఉంచడంతోపాటు చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లాలో ఎక్కడైనా రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే డయల్ - 100/112 లేదా సంబంధిత పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

12 వ తేదీ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

అర్జీల పరిష్కారం సమాచారం కోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ఫోన్ చేసి కనుక్కోవచ్చు -ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డా.బి.నవ్య

కర్నూలు ప్రతినిధి మే..10 :-(రిపబ్లిక్ న్యూస్)
12 వ తేదీ సోమవారం కర్నూలు కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని ఇన్చార్జి జిల్లా కలెక్టర్ డా.బి.నవ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు..జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో, డివిజన్ స్థాయిలో కూడ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఇన్చార్జ్ కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అర్జీల పరిష్కారం సమాచారం కోసం 1100 కు ఫోన్ చేయవచ్చు
అర్జీదారులు తమ దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో సమాచారం తెలుసుకోవడం కోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.. అలాగే అర్జీదారులు Meekosam.ap.gov.in %(మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చని ఇంచార్జి కలెక్టర్ తెలిపారు.

శ్రీ యోగ నరసింహ స్వామి వారిని దర్శించుకున్న వైయస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ వై ప్రదీప్ రెడ్డి

మంత్రాలయం మే10(రిపబ్లిక్ న్యూస్):-
ప్రతి సంవత్సరం వైశాఖ మాసం శు క్ల పక్షం చతుర్దశిన జరుపుకొనే శ్రీ లక్ష్మి నరసింహ స్వామి జయంతిని పురస్కరించుకొని వైఎస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు వై ప్రదీప్ రెడ్డి శనివారం పెద్దకడుబూరు మండలం చిన్నతుంబళం గ్రామంలో వెలసిన శ్రీ యోగ నరసింహ స్వామిని దర్శించుకొని,ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి కళ్యాణంలో పాల్గొని,మొక్కలు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ జిల్లా అధికార ప్రతినిధి పురుషోత్తం రెడ్డి,లక్ష్మి నారాయణ రెడ్డి,కాంత రెడ్డి, ఉదయ్ కిరణ్ రెడ్డి,నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షులు యల్లప్ప తదితరులు పాల్గొన్నారు

వృద్ధురాలు అదృశ్యం

బండి ఆత్మకూరు, మే 10, (రిపబ్లిక్ న్యూస్): బండి ఆత్మకూరు గ్రామంలోని కొత్త కొట్టాల కాలనీకి చెందిన జిల్లి లక్ష్మీదేవి సుమారు 70 సంవత్సరాల వయసుగల వృద్ధురాలు అదృశ్యం అయినట్లు ఎస్సై జగన్మోహన్ తెలిపారు. లక్ష్మీదేవి గత నాలుగు రోజుల క్రితం ఆమె సోదరి వద్దకు సిరివెళ్ళకు వెళుతున్నానని చెప్పి ఇంటి నుంచి వెళ్లిందని తెలిపారు. తమ సోదరిని విచారించగా ఆమె ఇక్కడికి కూడా రాలేదని చెప్పడంతో జల్లి నరసయ్య ఫిర్యాదు మేరకు శనివారం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై వివరించారు.

కొత్తూరు సుబ్బరాయుని సన్నిధిలో విజయవాడ సీనియర్ సివిల్ జడ్జి కె.పి సాయిరాం ప్రత్యేక పూజలు..!

పాణ్యం, ప్రతినిధి, మే,10,ప్రజారిపబ్లిక్ న్యూస్,
ప్రముఖ శైవక్షేత్రం పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి సన్నిధిలో విజయవాడ సీనియర్ సివిల్ జడ్జి కె.పి సాయిరాం శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో యం. రామకృష్ణ, అర్చకులు సురేష్ శర్మ, క్రిష్ణయ్య శర్మ స్వాగతం పలికి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, నాగలింగేశ్వర స్వామి వారికి అభిషేకములు, అర్చనలు, విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఆశీర్వ మంటపం నందు న్యాయమూర్తి కుటుంబ సభ్యులకు పూలమాలలు, శాలువలు, శేష వస్త్రములతో ఘనంగా సత్కరించి, ఆశీర్వదించి ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పై పాలెం వద్ద 4000 ఎకరాలు అన్యాక్రాంతం అవుతుంటే చూస్తూ ఊరుకోం

మిడుతూరు మే 10(రిపబ్లిక్ న్యూస్) :తాను 2009 నుండి 2014 వరకు నందికొట్కూరు శాసనసభ్యులు గా ఉన్న హయాంలో నిరుద్యోగులకు ఆసరాగా ఉండేందుకు నంద్యాల జిల్లా మిడుతూరు మండలం పై పాలెం గ్రామం సమీపంలో సుమారు 4000 ఎకరాలను ఏపీఐఐసి కి కేటాయించిన భూములను బడా కంపెనీలు ఆక్రమించుకొంటున్నాయని మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామి పేర్కొన్నారు. శనివారం పై పాలెం గ్రామ పరిసరాల్లో 4000 ఎకరాల్లో 1200 ఎకరాలను ప్రభుత్వ నిబంధనల మేరకు కొనుగోలు చేసి స్వాధీనం చేసుకున్నదని లబ్బి వెంకట స్వామి ఆరోపించారు. ఈ 4000 ఎకరాలు నందికొట్కూరు నియోజకవర్గం పరదిలోని గ్రామాలకు చెందిన అన్ని వర్గాలకు చెందిన నిరుద్యోగులకు, మహిళా సంఘాల కు ఎమ్.ఎస్.ఎం.ఈ. తరహాలో అందుబాటులో భూములను ఉంచాలని లబ్బి కోరారు. 4000 ఎకరాలు అన్యాక్రాంతం అవుతుంటే చూస్తూఊరుకోము అని ప్రజలతో ఉద్యమం చేస్తాము అని లబ్బి వెంకట స్వామి ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

మద్యపానం పై అవగాహన సదస్సు

మంత్రాలయం మే10(రిపబ్లక్ న్యూస్):-కర్నూలు జిల్లా కోసిగి మండలం కోసిగిలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి లో కోసిగి ఎక్సైజ్ శాఖ నిర్వహించిన మద్యపానం వల్ల కలిగే అనర్థాలు గురుంచి ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోసిగి ఎక్సైజ్ సిఐ భార్గవ్ రెడ్డి మాట్లాడుతూ మద్యపానం, నాటుసారా, లిక్కర్ వంటివి సేవిస్తే ఆరోగ్య%శీ% దెబ్బతింటుందని తెలిపారు. మద్యానికి బానిసైతే జబ్బులు కొన్ని తేచ్చుకునట్లే అని వివరించారు. మద్య%శీ% తాగి వాహనాలు నడపకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, ఆసుపత్రి సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ అదృశ్యం

బండి ఆత్మకూరు, మే 10, (రిపబ్లిక్ న్యూస్): - బండి ఆత్మకూరు రేంజ్ పరిధిలోని నారాయణపురం సెక్షన్ ఆఫీసర్ గా పనిచేస్తున్న ఇమిడి తేజ అదృశ్యమైనట్లు ఎస్సై జగన్మోహన్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఈనెల రెండో తేదీన సెక్షన్ ఆఫీసర్ తేజ ఇంటి నుంచి బయటకు వెళ్లి ఇప్పటివరకు తిరిగి రాలేదని ఆయన భార్య ఇమిడి శ్వేత ఫిర్యాదు మేరకు శనివారం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు. అయితే ఈనెల రెండో తారీఖున విధులకు హాజరయ్యేందుకు వెళ్తున్నానని చెప్పి ఇంటి నుంచి వెళ్లిన ఆయన ఈనెల ఎనిమిదో తారీకున తమకు కాల్ చేసి తనకు అప్పులు ఇచ్చిన వారు వేధిస్తున్నారని వారి వేధింపులు భరించలేక ఇంటి నుంచి వెళ్లిపోయినట్లు ఫోన్లో చెప్పాడని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఎస్సై వివరించారు. అప్పటినుంచి ఆయన తిరిగి ఇంటికి రాకపోవడంతో చుట్టుపక్కల ప్రాంతాలు వెతికి బంధువులు, వారి స్నేహితులు ఇళ్ల వద్ద విచారించామని అయినప్పటికీ ఆయన ఆచూకీ లభించలేదని తెలిపారన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టడం జరిగిందని ఎస్ఐ వెల్లడించారు. కాగా అటవీ శిక్షణలో భాగంగా తేజ రాజమండ్రిలో శిక్షణ కార్యక్రమం ఏప్రిల్ 30తో పూర్తి కావడంతో ఆయన నాలుగు, ఐదు రోజుల వ్యవధిలో తిరిగి విధుల్లో చేరాల్సి ఉందన్నారు. కానీ అప్పటినుంచి ఆయన విధులకు హాజరు కాలేదని బండి ఆత్మకూర్ రేంజ్ ఆఫీసర్ నాసిర్ జ తెలిపారు.

అదృశ్యమైన ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ తేజ

కాల్పుల విరమణకు ఇరు దేశాలు అంగీకరించాయి

రాత్రంతా వారితో చర్చలు జరిపి ఒప్పించారు

సోషల్ మీడియాలో ట్రంప్ పోస్ట్

వాషింగ్టన్, **మే 10 రిపబ్లిక్ న్యూస్:-**

భారత్- పాకిస్థాన్‌లు కాల్పుల విరమణకు అంగీకరించాయని, ఇందుకు అమెరికా మధ్యవర్తిత్వం వహించిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఈ మేరకు తన ట్రూత్‌సోషల్‌లో శనివారం సాయంత్రం ఓ పోస్ట్ పెట్టారు. అమెరికా మధ్యవర్తిత్వంలో రాత్రంతా సుదీర్ఘంగా చర్చలు జరిగాయి. తక్షణమే కాల్పుల విరమణ చేపట్టేందుకు భారత్, పాక్ అంగీరించాయి. సరైన సమయంలో ఇరు దేశాలు విజ్ఞతతో, తెలివిగా వ్యవహరించాయి. అందుకు ధన్యవాదాలని ట్రంప్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ఈ విషయాన్ని భారత్, పాక్ వేర్వేరు ప్రకటనల్లో ధ్రువీకరించాయి. ట్రంప్ పోస్ట్ చేసిన కాసేపటికే అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో సైతం ఇదే తరహా ప్రకటన చేశారు. భారత్, పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిందని పేర్కొన్నారు. భారత్, పాక్ ప్రధానులు నరేంద్రమోదీ, షెహబాజ్ షరీఫ్, భారత విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్, పాక్ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ అసిమ్ మునీర్, ఇరు దేశాల జాతీయ భద్రతా సలహాదారులు అజిత్ డోభాల్, అసిమ్ మాలిక్‌లతో మాట్లాడినట్లు- చెప్పారు. తాను, అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఇందుకు సంబంధించిన చర్చల్లో పాల్గొన్నామని పేర్కొన్నారు.

సరిహద్దు ఉద్రిక్తతలతో రైల్వే స్టేషన్ల భద్రత పెంపు

హైదరాబాద్,**గుడివాడ మెయిల్, మే 10:**

భారత్ - పాకిస్థాన్ సరిహద్దుల్లో ఉద్రిక్తతల నేపథ్యంలో రైల్వే ప్రయాణికుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించినట్లు దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్‌వో శ్రీధర్ వెల్లడించారు. ప్రయాణికుల భద్రతతో పాటు ఆస్తులపైనా ప్రత్యేక దృష్టి పెట్టామని అన్నారు. అందుకు అనుగుణంగా చర్యలు చేపట్టామని అన్నారు. నగరంలోని ప్రధాన రైల్వేస్టేషన్‌లైన సికింద్రాబాద్, కాచిగూడలో భారీగా భద్రతను పెంచినట్లు తెలిపారు. సీసీ కెమెరాల సంఖ్యను సైతం పెంచి పర్యవేక్షణ చేస్తున్నట్లు శ్రీధర్ పేర్కొన్నారు. భారత్-పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో భద్రత కారణాల దృష్ట్యా దేశవ్యాప్తంగా పలు విమానాశ్రయాలను మూసి వేయడంతో రైల్వేస్టేషన్లకు ప్రయాణికుల తాకిడి పెరిగిందన్నారు. దీంతో భద్రత కోసం ప్రత్యేక బలగాలను మోహరించినట్లు- చెప్పారు. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ప్రత్యేక రైళ్లను నడిపిస్తున్నామని సీపీఆర్‌వో శ్రీధర్ వెల్లడించారు.

పాకిస్థాన్‌కు ఐఎంఎఫ్ రుణం మంజూరు
తీవ్రంగా వ్యతిరేకించిన కాంగ్రెస్

గౌహతి**మే 10 రిపబ్లిక్ న్యూస్:-** పాక్‌కు ఐఎంఎఫ్ రుణం ఇవ్వడాన్నికాంగ్రెస్ తప్పు పట్టింది. భారత్ అభ్యంతరం చెబుతున్నా పట్టించుకోకుండా రుణం ఇవ్వడం సరికాదని కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగొయ్ అన్నారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకార చర్యగా భారత్ 'ఆపరేషన్ సిందూర్'తో గట్టిగా బదులు తీర్చుకుంది. ప్రస్తుతం ఇరుదేశాల మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. ఇలాంటి తరుణంలో పాకిస్థాన్‌కు రుణం ఇవ్వకూడదని భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసినప్పటికీ అంతర్జాతీయ ద్రవ్య నిధి ఐఎంఎఫ్ నుంచి 1 బిలియన్ డాలర్ల నిధులు (దాదాపు రూ.8,540 కోట్లు) మంజూరయ్యాయి. ఎక్స్టెండెడ్ ఫండ్ ఫెసిలిటీ కింద ఈ మొత్తాన్ని ఇవ్వడానికి ఐఎంఎఫ్ ఆమోదం తెలిపింది. దీనిపై కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగొయ్ స్పందించారు. పాక్‌కు ఐఎంఎఫ్ రుణం ఇవ్వడం షాక్‌కు గురి చేసిందన్నారు. 'పహల్గాం దాడి తర్వాత ఉు 1 బిలియన్ డాలర్ల రుణం ఆమోదించడం షాకింగ్‌గా అనిపించడంతో పాటు నిరాశకు గురిచేసింది. ఈ రుణం పాకిస్థాన్‌లో శాశ్వత సైనిక పాలనకు దారితీసేందుకే దోహదం చేస్తుంది' అని గౌరవ్ గొగొయ్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ కూడా ఈ విషయంపై స్పందించారు. పాకిస్థాన్‌కు ఐఎంఎఫ్ రుణానికి వ్యతిరేకంగా భారత్ ఓటు- వేయాలని ఏప్రిల్ 29న కాంగ్రెస్ డిమాండ్ చేసిందన్నారు. కానీ, భారత్ ఓటింగ్‌కు దూరంగా ఉందన్నారు. మోదీ ప్రభుత్వం వెనక్కి తగ్గిందని, ఓటింగ్‌లో పాల్గొని వ్యతిరేకంగా ఓటు- వేస్తే బలమైన సందేశం వెళ్లేదన్నారు. ఈ నేపథ్యంలో అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ ఎక్స్ వేదికగా కాంగ్రెస్ నాయకులు జైరాం రమేశ్, పవన్ ఖేరాలకు కౌంటర్ ఇచ్చారు. వీరు పాకిస్థాన్‌కు అంతర్జాతీయ ద్రవ్య నిధి బెయిలౌట్‌పై ప్రచారంలో మునిగి తేలుతున్నారని ఆరోపించారు. తప్పుడు సమాచారంతో దేశ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు.

గ్రానైట్ పలకల లారీ బోల్తా: ముగ్గురు మృతి

గుంటూరు,**మే 10 రిపబ్లిక్ న్యూస్:-** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బాపట్ల జిల్లా పర్చూరు మండలం తిమ్మరాజుపాలెం వద్ద రోడ్డు ప్రమాదం చోటు-చేసుకుంది. గ్రానైట్ పలకల లోడుతో వెళ్తున్న లారీ బోల్తా పడడంతో ముగ్గురు కూలీలు చనిపోయారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి మృతదేహాలను బాపట్ల ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మృతులు మార్టూరుకు చెందిన పాలపర్తి శ్రీను(25), తాళ్లూరి ప్రభుదాస్(37), నూతలపాడుకు చెందిన తమ్ములూరి సురేం(26)గా గుర్తించారు. మార్టూరు నంపచి గుంటూరుకు వెళ్తుండగా ఈ రోడ్డు ప్రమాదం చోటు-చేసుకుంది.

జాతీయరక్షణ నిధికి ఒక నెల జీతం విరాళం

స్పీకర్ అయ్యన్నపాత్రుడుప్రకటన

అమరావతి,**మే 10 రిపబ్లిక్ న్యూస్:-**

దేశ రక్షణ కోసం పోరాడుతున్న వీరజవాన్లకు సంఘీభావంగా తన ఒక నెల వేతనం (రూ.2,17,000) జాతీయ రక్షణ నిధికి విరాళంగా ఇస్తున్నట్లు- ఎపి అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... ఉగ్రవాద నిర్మూలనలో భారత సాయుధ దళాలు ప్రదర్శిస్తున్న ధైర్యసాహసాలు దేశ ప్రజలందరికీ గర్వకారణంగా నిలుస్తున్నాయని అన్నారు. భారతదేశం సాయుధ దళాలు చేస్తున్న ధైర్యసాహసాలు ప్రతి భారతీయునిలో గర్వాన్ని కలిగిస్తున్నాయని తెలిపారు. దేశ రక్షణ కోసం ప్రాణాలను పణంగా పెట్టి పోరాడుతున్న వీర జవాన్లకు సంఘీభావం తెలిపారు. తన నెల జీతాన్ని జాతీయ రక్షణ నిధికి విరాళంగా ఇచ్చినట్లు- స్పీకర్ అయ్యన్నపాత్రుడు వెల్లడించారు. ఈ మేరకు తన నెల జీతం రూ.2,17,000లను ఆన్ లైన్ ద్వారా జాతీయ రక్షణ నిధికి ట్రాన్స్‌ఫర్ చేసినట్లు-.. రిసిప్ట్‌ను కూడా ఆయన విడుదల చేశారు.

ఆపరేషన్ కగార్‌కు సిందూర్ ఎఫెక్ట్

తాత్కాలికంగా నిలిచిపోయిన మావోల ఏరివేత

కర్రెగుట్టల నుంచి బలగాలు వెనక్కి -సరిహద్దులో వెళ్లేందుకు ఆదేశాలు

ములుగు,**మే 10 రిపబ్లిక్ న్యూస్:-**

ఆపరేషన్ కగార్‌పై ఆపరేషన్ సిందూర్ ఎఫెక్ట్ పడింది. సరిహద్దుల్లో ఉద్రిక్తతల నేపథ్యంలో మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా కొనసాగుతున్న ఆపరేషన్ కగార్‌కు కేంద్రం తాత్కాలిక బ్రేక్ వేసింది. భారత్ - పాకిస్థాన్ వార్ నేపథ్యంలో కేంద్రం సంచలన నిర్ణయం తీసుకుంది. మావోయిస్టులను ఏరివేసేందుకు కర్రెగుట్టలను జల్లెడ పడుతున్న సీఆర్పీఎఫ్ బలగాలు వెనక్కి రావాల్సిందిగా కేంద్రం ఆదేశించింది. దీంతో కర్రెగుట్టల్లో మావోయిస్టుల వేటకు విరామం పడింది. దాదాపు ఐదు వేల మందికి పైగా బలగాలను కేంద్రం వెనక్కి రిప్పిస్తోంది. కర్రెగుట్టల నుంచి బలగాలు వెనక్కి వెళ్తున్నాయి. తెలంగాణ - ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని సీఆర్‌పీఎఫ్ కోబ్రా జవాన్లను తమ హెడ్ క్వార్టర్స్‌లో రిపోర్ట్ చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. దీంతో కేంద్ర బలగాలు హుటాహుటిన వెనుతిరుగుతున్నాయి. ములుగు జిల్లాలోని వెంకటాపురం, ఆలుబాక, వీరభద్రవరం పెద్దగుట్ట పరిసరాల్లో మోహరించిన బలగాలకు రిలీవ్ ఇచ్చారు. కేంద్రం ఆదేశాల మేరకు ఆదివారం ఉదయంలోగా భారత్- పాక్ బార్డర్‌కు బలగాలు వెళ్లనున్నాయి. కాగా.. వచ్చే ఏడాది మార్చి నాటికి మావోయిస్టులు లేకుండా చేయడమే లక్ష్యంగా చేపట్టిన ఆపరేషన్ కగార్ దూకుడుగా సాగుతోంది. ఆపరేషన్ కగార్‌లో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో భారీగా మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. వారిలో పలువురు అగ్రనేతలు కూడా ఉన్నారు. గత కొద్దిరోజులుగా ఆపరేషన్ కర్రెగుట్టలు పేరుతో మావోయిస్టులను ఏరివేసేందుకు భద్రతా బలగాలు కర్రెగుట్టలపై సెర్చ్ కొనసాగిస్తున్నాయి. మావోయిస్టు అగ్రనేతలే టార్గెట్‌గా ఆపరేషన్ కర్రెగుట్టల్లో పెద్ద ఎత్తున కూబింగ్ కొనసాగిస్తున్నారు. 145 ఎకరాల విస్తీర్ణం ఉన్న కర్రెగుట్టల చుట్టూ దాదాపు పదివేల మంది భద్రతా బలగాలు మోహరించి ఉన్నాయి.

అలాగే కర్రెగుట్టల్లో బంకర్లను ఏర్పాటు- చేసుకుని మావోయిస్టులు ఉన్నట్లు- గుర్తించిన భద్రతా బలగాలు కర్రెగుట్టలను జల్లడపడుతున్నాయి. గత కొద్దిరోజులుగా జరుగుతున్న కూంబింగ్‌లో పలువురు మావోయిస్టులు తారసపడటంతో ఎన్‌కౌంటర్లు జరిగాయి. చాలా మంది మావోయిస్టులు మరణించారు కూడా. అలాగే మావోయిస్టులు అమర్చిన మందుపాతర పేలి నలుగురు గ్రౌహౌండ్స్ కానిస్టేబుళ్లు ప్రాణాలు కోల్పోయారు. మావోయిస్టుల కోసం మరింతగా కూంబింగ్ నిర్వహిస్తున్న సమయంలో బలగాలను వెంటనే వెనక్కి రావాల్సిందిగా కేంద్రం నుంచి ఆదేశాలు జారీ అయ్యాయి. భారత్-పాక్ యుద్ధం నేపథ్యంలో సీఆర్పీఎఫ్ బలగాను కేంద్రం వెనక్కి రప్పిస్తోంది. దీంతో బార్డర్‌కు వెళ్లేందుకు భద్రతా బలగాలు కర్రెగుట్టలను వీడుతున్నారు.

అబద్దాల ప్రచారంలో ఆరితేరిన పాక్

జనావాసాలు,ప్రార్థనా మందిరాలు లక్ష్యంగా దాడులు

రెండురోజులగా రెచ్చగొట్టేలా పాక్ చర్యలు

భారత్ ప్రతిదాడులు మాత్రమే చేస్తోంది

నియంత్రన రేఖ వెంబడి కాల్పులకు తెగబడుతున్న పాక్

మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన రక్షణశాఖ

న్యూఢిల్లీ,**మే 10 రిపబ్లిక్ న్యూస్:-** పాకిస్తాన్ అబద్దాలు ప్రచారం చేస్తూనే..జనావాసాలు, ప్రార్థనా మందిరాలు లక్ష్యంగా దాడులు చేస్తోందని, అయితే వీటిన భారత్ దళాలు తిప్పికొట్టాయని భారత రక్షణశాఖ వెల్లడించింది. విదేశాంగశాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ, కల్నల్ సోఫియా ఖురేషీ, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్‌లు ఆపరేషన్ సింధూర్‌పై ఢిల్లీలో మీడియా ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. శనివారం ఉదయం జరిగిన ఈ మీడియా సమావేశంలో మిస్రీ మాట్లాడుతూ.. ' గత రెండు రోజుల నుంచి పాకిస్తాన్ రెచ్చగొట్టే విధంగా ప్రవర్తిస్తోంది. పాకిస్తాన్ రెచ్చగొట్టే చర్యలకు భారత్ కేవలం ప్రతిస్పందిస్తోంది. పాకిస్తాన్ దాడులను అడ్డుకుంటోంది.. తిప్పికొడుతోంది' అని అన్నారు. అనంతరం కల్నల్ సోఫియా ఖురేషి మాట్లాడుతూ.. ' పశ్చిమ భాగం వైపు పాకిస్తాన్ దాడులకు పాల్పడుతోంది. భారత సైనికులు లక్ష్యంగా డ్రోన్లు, లాంగ్ రేంజ్ ఆయుధాలతో దాడులు చేస్తోంది. నియంత్రణ రేఖ వెంబడి కూడా కాల్పులకు తెగబడుతోంది. మిస్సైల్స్‌తో కూడా దాడులకు ప్రయత్నించింది. వాటిని ఆర్మీ విజయవంతంగా ధ్వంసం చేసింది. భారత ఏయిర్ బేస్‌లపై దాడులకు యత్నించింది. ఉదమ్ పూర్, పఠాన్ కోట్, ఆదమ్ పూర్‌లతో పాటు- మరికొన్ని చోట్ల కాల్పులకు తెగబడింది. పలువురు సైనికులు గాయపడ్డారని అన్నారు. వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ మాట్లాడుతూ.. పాకిస్తాన్ తప్పుడు ప్రచారాలు చేస్తోంది. ఇండియన్ ఉు-400 సిస్టమ్‌ను.. సిర్సా, సూరత్ ఘర్‌లోని ఏయిర్ ఫీల్డ్స్‌ను ధ్వంసం చేసినట్లు- ప్రచారం చేస్తోంది. పాకిస్తాన్ చేస్తున్నవన్నీ తప్పుడు ప్రచారాలు. అందులో ఎలాంటి సందేహం లేదు' అని అన్నారు. పాక్ సైన్యం సరిహద్దుల దిశగా కదులుతోందని ఆర్మీ ప్రతినిధి సోఫియా ఖురేషీ పేర్కొన్నారు. పశ్చిమ సరిహద్దుల్లో పాక్ నిరంతరం దాడులు చేస్తోంది. డ్రోన్లు, దీర్ఘశ్రేణి ఆయుధాలు, లాయిటరింగ్ మ్యూనిషన్, ఫైటర్ జెట్లను వాటి.. భారత మిలిటరీ స్థావరాలపై దాడులు చేస్తోంది. చాలా ముప్పులను భారత్ తిప్పికొట్టింది. కానీ, 26 చోట్ల పాక్ ఆయుధాలు గగనతలంలోకి చొచ్చుకొచ్చాయి. అవి ఉధంపుర్, భుజ్, పఠాన్‌కోట్, భటిండా వాయుసేన స్థావరాల్లోని పరికరాలను దెబ్బతీసి, సిబ్బందిని గాయపర్చాయి. తెల్లవారుజామున 1.40 సమయంలో పాక్ హైస్పీడ్ మిసైల్స్‌తో పంజాబ్‌లోని వాయుసేన స్థావరాలపై దాడులు చేసింది. శ్రీనగర్, అవంతిపుర, ఉధంపూర్‌లో వైద్య కేంద్రాలపై దాడి చేసింది. ఇది రెచ్చగొట్టే చర్య అని కచ్చితంగా తెలుస్తోంది. దీనికి తగినట్లు ప్రతిస్పందిస్తూ.. భారత దళాలు పాక్‌లోని మిలిటరీ స్థావరాలు, రాడార్లు, కమాండ్ కంట్రోల్ సెంటర్లు, రాడార్లపై దాడులు చేసింది. వీటిల్లో రఫీకీ, మురిద్, చక్లాల, రహిమ్ యార్ ఖాన్, సుక్కుర్, చునియాన్ స్థావరాలు ఉన్నాయి. ఫైటర్ జెట్లతో అత్యంత కచ్చితంగా లక్ష్యాలు ఛేదించే ఆయుధాలు వాడి ఈ దాడులు నిర్వహించాము. పస్రూర్‌లో రాడార్ కేంద్రం, సియాల్ కోట్‌లోని ఏవియేషన్ బేస్‌ను ధ్వసం చేశాము. ఈ దాడుల సందర్భంగా పౌరులు ప్రాణాలు పోకుండా చాలా జాగ్రత్తలు తీసుకొన్నాం.

పాక్ సైన్యం సరిహద్దుల దిశగా కదులుతోంది. ఇది పరిస్థితిని మరింత దిగజార్చే ప్రమాదకర చర్యని పేర్కొన్నారు. ఇదే అంశాన్ని వ్యోమికా సింగ్ అంతర్జాతీయ మీడియా కోసం ఆంగ్లభాషలో వెల్లడించారు. భారత స్థావరాలు సురక్షితంగా ఉన్నాయని టైమ్ స్టాంప్‌లు ఉన్న వీడియోలు, ఫొటోలను ప్రదర్శించారు.

విదేశాంగశాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ మాట్లాడుతూ శిర్సా, సూరత్‌ఘర్ వైమానిక స్థావరాలను ధ్వంసం చేశామని పాక్ చెప్పడం పూర్తిగా తప్పు. దీంతోపాటు- ఆదంపుర్‌లోని ఎస్-400 , బ్రహ్మోస్ మిసైల్ డిపో, పలుచోట్ల ఎయిర్‌ఫీల్డ్‌లను ధ్వంసం చేసినట్లు- తప్పుడు ప్రచారాలు చేస్తోందన్నారు.

లండన్ మేడమ్ టుస్సాడ్స్‌లో రామ్ చరణ్ మైనపు విగ్రహం

స్వయంగా ఆవిష్కరించిన గ్లోబల్ స్టార్

విగ్రహంలో చరణ్ పెంపుడు కుక్కరైమ్

ప్రభాస్, అల్లు అర్జున్ తర్వాత మూడో టాలీవుడ్ నటుడిగా రికార్డ్

కుటుంబ సమేతంగా లండన్‌లో చరణ్

మే 10 రిపబ్లిక్ న్యూస్:-

ప్రముఖ నటుడు, గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తన కీర్తి కిరీటంలో మరో కలికితురాయిని చేర్చుకున్నారు. లండన్‌లోని ప్రఖ్యాత మేడమ్ టుస్సాడ్స్ మ్యూజియంలో ఆయన తన మైనపు విగ్రహాన్ని నేడు ఆవిష్కరించారు. ఈ ఘనత సాధించిన మూడో టాలీవుడ్ నటుడిగా చరణ్ చరిత్ర సృష్టించారు. ఈ కార్యక్రమంలో మెగాస్టార్ చిరంజీవి, సురేఖ, ఉపాసన కూడా పాలుపంచుకున్నారు.వివరాల్లోకి వెళితే, ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన మేడమ్ టుస్సాడ్స్ మ్యూజియంలో స్థానం సంపాదించడం అనేది ఏ సెలబ్రిటీకైనా అరుదైన గౌరవంగా భావిస్తారు. తాజాగా ఈ గౌరవం రామ్ చరణ్‌కు దక్కింది. లండన్‌లో ఏర్పాటు చేసిన తన మైనపు ప్రతిమను రామ్ చరణ్ స్వయంగా ఆవిష్కరించారు. ఈ మైనపు విగ్రహంలో ఒక ప్రత్యేకత ఉంది. రామ్ చరణ్‌తో పాటు ఆయన పెంపుడు శునకం 'రైమ్' ప్రతిరూపాన్ని కూడా మ్యూజియం నిర్వాహకులు తీర్చిదిద్దారు. చరణ్ తన పెంపుడు కుక్కతో కలిసి వేదికపైకి వెళ్లి, సోఫాలో ఆసీనులైనట్లుగా ఉన్న తన మైనపు విగ్రహాన్ని ఆవిష్కరించడం విశేషం. ఈ కార్యక్రమానికి సంబంధించిన ఫోటోలు, వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.ఇప్పటికే ఈ మ్యూజియంలో టాలీవుడ్ నుంచి ప్రభాస్, అల్లు అర్జున్‌ల మైనపు విగ్రహాలు కొలువై ఉన్నాయి. ఇప్పుడు రామ్ చరణ్ కూడా ఈ జాబితాలో చేరడంతో, తెలుగు సినిమా ఖ్యాతి మరింత పెరిగిందని అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పలువురు సినీ ప్రముఖులు, అభిమానులు రామ్ చరణ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

ప్రస్తుతం రామ్ చరణ్, బుచ్చిబాబు సానా దర్శకత్వంలో ఓ ప్రతిష్ఠాత్మక చిత్రంలో నటిస్తున్నారు. ఉత్తరాంధ్ర గ్రామీణ క్రీడల నేపథ్యంలో ఈ సినిమా తెరకెక్కుతోంది. ఇటీవలే విడుదలైన ఈ సినిమా గ్లింప్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది.

రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No.:2023/87888

మే 30న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో 'భైరవం'

బెల్లంకొండ సాయి శ్రీనివాస్, మంచు మనోజ్, నారా రోహిత్ లీడ్ రోల్స్ లో నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ యాక్షన్ థ్రిల్లర్ 'భైరవం'. ఇప్పటికే పవర్‌ఫుల్ పోస్టర్లు, యాక్షన్ తో నిండిన టీజర్, రెండు సూపర్ హిట్ సాంగ్స్ తో సినిమాపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. మొదటి పాట రొమాంటిక్ మెలోడీగా కాగా, రెండో సింగిల్ పవర్ ఫుల్ డివోషనల్ సాంగ్‌గా అలరించింది. దర్శకుడు విజయ్ కనకమేడల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీ సత్య సాయి ఆర్ట్ బ్యానర్‌పై కెకే రాధామోహన్ నిర్మిస్తున్నారు. పెన్ స్టూడియోస్ అధినేత డా. జయంతిలాల్ గడా చిత్రాన్ని సమర్పిస్తున్నారు. తాజాగా మేకర్స్ సినిమాకు విడుదల తేదీని ప్రకటించారు. ఈ వేసవి సీజన్‌లో పెద్ద ఆకర్షణగా మే 30న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో 'భైరవం' విడుదల కాబోతోంది. బెల్లంకొండ సాయి శ్రీనివాస్, మంచు మనోజ్, నారా రోహిత్ ముగ్గురూ కలర్‌ఫుల్ ఫెస్టివల్ వైబ్ తో కనిపించిన రిలీజ్ డేట్ పోస్టర్ అదిరిపోయింది. ఈ చిత్రంలో ఆదితి శంకర్, ఆనంది, దివ్య పిళ్ళై కథానాయికలుగా నటిస్తున్నారు.

నేను హీరో అని నాకు తెలియకుండానే సినిమా

: వెన్నెల కిశోర్

తాను కథానాయకుడిగా నటించినట్లు తనకే తెలియకుండా ఒక సినిమా పూర్తయిందంటూ హాస్య నటుడు వెన్నెల కిశోర్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం చర్చనీయాంశంగా మారాయి. 'శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్' చిత్రంలో వెన్నెల కిశోర్ ప్రధాన పాత్ర పోషించారు. అయితే, ఈ సినిమాలో తనే హీరో అనే విషయం తనకు ముందుగా తెలియదని ఆయన స్పష్టం చేశారు. మరోవైపు, ఈ సినిమా ప్రచార కార్యక్రమాలకు వెన్నెల కిశోర్ హాజరుకాకపోవడంపై చిత్ర బృందం స్పందిస్తూ... ఆ విషయం గురించి ఆయన్నే అడగాలని పేర్కొనడం గతంలో వార్తల్లో నిలిచింది. ఈ నేపథ్యంలో వెన్నెల కిశోర్ తాజాగా ఈ విషయంపై స్పందించారు. "ఈ సినిమాలో నేను హీరో అనే సంగతి నాకు తెలియదు. నాకు ముందుగా సినిమా కథ మొత్తం చెప్పలేదు. ఈ మధ్య నేను అలా అడగడం కూడా మానేశాను, ఎందుకంటే కొందరు కథ మొత్తం అడిగితే ఇబ్బందిగా ఫీలవుతున్నారు. అందుకే, నా పాత్ర పరిధి వరకే చెప్పమని అడిగాను, వారు చెప్పారు. ఏడు రోజుల కాల్షీట్లు ఇచ్చి, నా పాత్రకు సంబంధించిన చిత్రీకరణ పూర్తిచేశాను. ఆ తర్వాత కొన్ని భావోద్వేగ సన్నివేశాలు జోడించాల్సి ఉందని చెప్పడంతో, వెళ్లి నటించి వచ్చాను" అని వెన్నెల కిశోర్ వివరించారు. సినిమా విడుదల సమయంలో తనే హీరో అని పోస్టర్లలో చూడటం తనకు ఆశ్చర్యం కలిగించిందని ఆయన అన్నారు. "అసలు నాకే తెలియకుండా నన్ను హీరోగా ఎలా చేశారో అర్థం కాలేదు. నాకు కథ చెప్పినప్పుడు ఈ సినిమాలో వేరే హీరో ఉన్నాడని, అతనికి జోడీగా అనన్య నాగళ్ల నటిస్తోందని చెప్పారు. కానీ చివరికి నన్ను హీరోగా ప్రాజెక్ట్ చేస్తూ ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చారు. ఈ విషయం నాకు తెలియకుండానే జరిగింది" అని కిశోర్ పేర్కొన్నారు. ఒకవేళ దర్శకనిర్మాతలు తానే హీరోనని ముందుగా స్పష్టం చేసి ఉంటే, తాను కూడా ప్రచార కార్యక్రమాలకు వచ్చి ఉండేవాడినేమో అని చెప్పారు.

దశాబ్దాల బాధకు ఇది సమాధానం : జాన్వీ

ఇటీవల జమ్మూలో చోటుచేసుకున్న ఉగ్రదాడి ఘటన దృశ్యాలు తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేశాయని ప్రముఖ బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ పేర్కొన్నారు. భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న తరుణంలో, గురువారం పాకిస్థాన్ జరిపిన డ్రోన్ దాడులు తనను తీవ్రంగా కలచివేశాయని ఆమె తెలిపారు. ఈ మేరకు తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఓ సుదీర్ఘమైన, భావోద్వేగపూరితమైన సందేశాన్ని పంచుకున్నారు. "ఇప్పటివరకు నేనెప్పుడూ అనుభవించని తీవ్ర ఆందోళన ఇది. గతంలో విదేశాల్లో ఇలాంటి దాడులు జరిగినప్పుడు శాంతియుతంగా ఉండాలని కోరుకునేవాళ్లం. కానీ, ఇప్పుడు అదే దుస్థితి మన దేశానికి వచ్చింది. భారత్ ఎప్పుడూ కయ్యానికి కాలు దువ్వదు. మనది దూకుడు కాదు... దశాబ్దాల తరబడి అనుభవిస్తున్న బాధకు ఇది సమాధానం. మనల్ని, మన భూభాగాన్ని, మన సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు మన సైనికులు నిరంతరం శ్రమిస్తున్నారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో మనమందరం ఐక్యంగా ఉంటూ వారికి సంపూర్ణ మద్దతు అందించాలి. దాయాది దేశం సాగిస్తున్న అరాచకత్వాన్ని ఇకపై ఉపేక్షించేది లేదని, వారికి తగిన రీతిలో గట్టిగా బదులిస్తామని తెలిసొచ్చేలా చేయాలి" అని ఆమె పిలుపునిచ్చారు. ఈ ఘర్షణల వల్ల అమాయకులైన ప్రజలు ప్రాణాలు కోల్పోతుండటం తనను తీవ్రంగా బాధిస్తోందని జాన్వీ పేర్కొన్నారు. ఈ హింసాత్మక వాతావరణానికి త్వరలోనే శాశ్వతమైన ముగింపు లభించాలని తాను ఆశిస్తున్నట్లు తెలిపారు. మన సైనికుల కోసం తాను నిరంతరం ప్రార్థిస్తుంటానని చెప్పారు.

డబ్బుంటే ఇండియానే బెటర్.. : నటి లయ

ఒకప్పటి ప్రముఖ సినీ నటి లయ, ప్రస్తుతం అమెరికాలో స్థిరపడినప్పటికీ, భారతదేశంపై, ముఖ్యంగా హైదరాబాద్ నగరంపై తనకున్న అభిమానాన్ని వ్యక్తం చేశారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, హైదరాబాద్ అభివృద్ధిని చూసి తాను ఎంతగానో ముగ్ధురాలినయ్యానని, ఈ నగరం ముందు న్యూయార్క్ కూడా సరిపోదని ఆమె వ్యాఖ్యానించారు. మంచి జీవన ప్రమాణాలకు సరిపడా ఆర్థిక వనరులుంటే భారతదేశంలో ఉండటమే ఉత్తమమని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా లయ మాట్లాడుతూ, "ఈసారి ఇండియా వచ్చి హైదరాబాద్‌ను చూస్తే చాలా ఆశ్చర్యం వేసింది. నగరం ఎంతగా మారిపోయిందో! ఫ్లైఓవర్లు, ఆకాశహర్మ్యాలు చూస్తుంటే అద్భుతంగా అనిపిస్తోంది. మా లాస్ ఏంజిల్స్ డౌన్‌టౌన్‌లోని నాలుగైదు పాత భవనాలతో పోలిస్తే హైదరాబాద్ ఎంతో అభివృద్ధి చెందింది. ఒకరిని మించి ఒకరు మంచి కట్టడాలు నిర్మిస్తున్నారు. తగినంత డబ్బు ఉండి, మంచి జీవనశైలి గడపగలిగితే ఇండియా ఎప్పుడూ ఉత్తమమైన ప్రదేశం అనడంలో ఎలాంటి సందేహం లేదు" అని తెలిపారు. అమెరికాలో భారతీయ ఆహారాన్ని, ముఖ్యంగా స్ట్రీట్ ఫుడ్ అయిన పానీపూరి, నిమ్మకాయ సోడా వంటివాటిని తాను ఎంతగానో మిస్ అవుతానని ఆమె చెప్పుకొచ్చారు. తన వృత్తి జీవితం గురించి ప్రస్తావిస్తూ, 2011లో ఐటీ ఇంజనీర్‌గా తన ప్రస్థానాన్ని ప్రారంభించానని లయ తెలిపారు. సత్యం కంపెనీలో జీఈ క్లయింట్ కోసం పనిచేశానని, ఆ తర్వాత నాలుగేళ్ల విరామం తీసుకుని 2017లో ఒక డ్యాన్స్ స్కూల్‌ను ప్రారంభించానని చెప్పారు. "డ్యాన్స్ స్కూల్ చాలా బాగా నడిచింది. వరుసగా పోటీలు, షోలతో బిజీగా ఉండేవాళ్లం. కానీ, కోవిడ్ కారణంగా పరిస్థితులు మారాయి. ఆన్‌లైన్ క్లాసులు నిర్వహించినప్పటికీ, గ్రూప్ డ్యాన్స్‌లకు అవసరమైన సమన్వయం కుదరడం కష్టంగా ఉండేది. దీంతో యూట్యూబ్‌లో డ్యాన్స్ వీడియోలు, ఆ తర్వాత షార్ట్స్, రీల్స్ చేయడం మొదలుపెట్టాం" అని ఆమె వివరించారు.

సవాల్ విసిరే పాత్రలకే సై!

బాలీవుడ్ లో అనన్యా పాండే కెరీర్ మూడు పువ్వులు..ఆరు కాయలుగా సాగిపోతుంది. జయాపజయాలను బ్యాలెన్స్ చేస్తూ ముందుకెళ్తుంది. టాలీవుడ్ లో కలిసి రాలేదు కానీ, బాలీవుడ్ లో మాత్రం మంచి కెరీర్ ని బిల్డ్ చేసుకుంటుంది. ఇటీవలే 'కేసరి చాప్టర్ 2'తో మరో సక్సెస్ ఖాతాలో వేసుకుంది. ఇందులో అమ్మడి పాత్రకు మంచి పేరొచ్చింది. నటనకు ఆస్కారం ఉన్న రోల్ కావడంతోనే ఇది సాధ్యమైంది.

ఈ నేపథ్యంలో ఈ సినిమా అనన్యా పాండేలో చాలా మార్పులు తీసుకొచ్చినట్లు ఆమె మాటల్లో కనిపిస్తుంది. కథల విషయంలో ఎలా వ్యవహరించాలి? అన్నది ఈ సినిమా ఓ అవగాహన ఇచ్చిందని తెలిపింది. 'బ్యాడ్ న్యూ'జ్, 'కాల్ మీ బె' లాంటి చిత్రాల్లో ఇప్పటి వరకూ తాను చేసినవి కేవలం కామెడీ పాత్రలని... గ్లామరస్ పాత్రల్లో నటిస్తే కేవలం అనుభూతి మాత్రమే వస్తుందదంది. కానీ 'కేసరి' లాంటి సినిమాలో సవాల్ విసిరే పాత్ర చేస్తే అసలైన నటి బయటకు వచ్చిందని అభిప్రాయపడింది. ఇక పై ఎలాంటి పాత్ర తీసుకున్నా? అది సవాల్ గా ఉండాలి తప్ప సునాయాసంగా ఉండకూడదదంది. శక్తి వంతమైన పాత్రలు పోషించినప్పుడే ఏ నటిలోనైనా అసలైన నటి బయటకు వస్తుందని తెలిసింది. కెరీర్ కొత్తలో ఇలాంటివి తెలియక తప్పులు జరగడం సహజమైనా? ఇప్పుడున్న పోటీలో అలాంటి తప్పులు ఆరం భంలో కూడా చేయకూడదని అభిప్రాయపడింది. అలా చేస్తే అవకాశాలు రావడం కష్టమంది.

మొత్తానికి అనన్యలో చాలా మార్పులు కనిపిస్తున్నాయి. కెరీర్ ఆరంభంలో ఎంతో దూకుడుగా వ్యవరించిన అమ్మడు ఇప్పుడా దూకుడు కూడా తగ్గించింది. ప్రోఫెషనల్ కెరీర్ లోనే కాదు...పర్సనల్ కెరీర్ లోనే అనన్య లో చాలా మార్పులొచ్చాయని ఆమె ని దగ్గర నుంచి చూసే స్నేహితులు అభిప్రాయపడుతున్నారు. మార్పు మంచిదే కదా. 'లైగర్' సినిమాతో అనన్యా పాండే టాలీవుడ్ లో లాంచ్ అయిన సంగతి తెలిసిందే.

హృతిక్-తారక్ మధ్య అసలైన యుద్ధం



హృతిక్ రోషన్- ఎన్టీఆర్ ఎంత గొప్ప డాన్సర్లు అన్నది చెప్పాల్సిన పనిలేదు. అలాంటి టాప్ డాన్సర్ల మధ్య %-%వార్ 2%-%లో ఓ సాంగ్ ప్లాన్ చేసిన సంగతి తెలిసిందే. ఇద్దరి కాంబినేషన్ లో ఓ స్పెషల్ సాంగ్ డిజైన్ చేసా రు. మార్చిలో ఆ పాట చిత్రీకరణ జరపాలనుకున్నారు. సరిగ్గా రిహార్సల్స్ చేస్తోన్న సమయంలో హృతిక్ కాలికి గాయమైంది. దీంతో ఆ పాట చిత్రీకరణ తాత్కాలికంగా వాయిదా పడింది. తారక్ పై సన్నివేశాల చిత్రీ కరణ పూర్తి కావడంతో హైదరాబాద్ కి వచ్చేసాడు. అప్పటి నుంచి ఆ పాట చిత్రీకరణ వాయిదా పడుతుంది. ఆ పాట కోసం తారక్ మళ్లీ ముంబై వెళ్తాడని ప్రచా రం జరుగుతోంది కానీ ఇంత వరకూ అది జరగలేదు. అయితే ఈ సాంగ్ షూట్ జూన్ లో ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ప్రతిష్టాత్మక యశ్ రాజ్ స్టూడియోలోనే ఈపాట చిత్రీకరణకు సంబంధించి ఏర్పాట్లు జరుగు తున్నాయి. ఈ సాంగ్ షూట్ పూర్తయితే తారక్ పూర్తిగా రిలీవ్ అయినట్లే. మళ్లీ డబ్బింగ్ చెప్పే సమయం లోనే ముంబై వెళ్లాల్సి ఉంటుంది. అలాగే అదే నెలలో కొత్త షెడ్యూల్ ప్లాన్ చేస్తున్నారు. దీంతో మొత్తం టాకీ పూర్తవుతుందని సమాచారం. ఈ స్పెషల్ సాంగ్ కోసం మూడు కోట్లు ఖర్చు చేస్తున్నారుట. యశ్ రాజ్ స్టూడియోస్ లో భారీ సెట్లు వేస్తు న్నట్లు సమాచారం. ఈ సాంగ్ పై అభిమానుల్లో భారీ అంచనాలున్నాయి. హృతిక్ తో తారక్ తలపడం ఇదే తొలిసారి. గతంలో రామ్ చరణ్ తో కలిసి నాటు నాటు పాటకు డాన్సు చేసిన సంగతి తెలిసిందే. ఆ పాట సూపర్ హిట్ అయింది. ఆ పాటకు ఏకంగా ఆస్కార్ అవార్డు కూడా వచ్చింది. ఇప్పుడు హృతిక్ రోషన్ తో చేసే సాంగ్ అంతకు మించి హైలైట్ అవుతుందని అంచనాలున్నాయి. హృతిక్ రోషన్ ఇండి యా లోనే గ్రేట్ డాన్సర్. బాలీవుడ్ నటులంతా హృతిక్ డాన్సుకు ఫిదా అవుతుంటారు. మరి ఆయన డాన్సు గురించి తారక్ ఏమంటాడో చూడాలి.

డ్రాగన్ బోట్ పోటీలు ఎప్పుడైనా చూసారా...

కర్నూలు జిల్లా గార్గేయపురం చెరువులో డ్రాగన్ బోట్ శిక్షణ చూస్తే ఆశ్చర్యపోవాల్సిందే ...

కర్నూలు ప్రతినిధి మే 10(రిపబ్లిక్ న్యూస్)

సాధారణంగా పడవ పోటీలు అంటే ఎక్కువగా కేరళ, తమిళనాడు లో చూస్తుంటాం కానీ ఏషియన్ గేమ్స్ లో ఉన్న పోటీలలో డ్రాగన్ బోట్ పోటీలు కూడా ఒకటి. చాలామందికి తెలియని విషయం ఏమిటంటే ఒలంపిక్స్ ఏషియన్ గేమ్స్ కలలో ఎక్కువగా అథ్లెటిక్ పోటీలు క్రికెట్ కబడ్డీ, కోకో, వాలీబాల్, బాస్కెట్ బాల్ ఇలా ఎన్నో రకాల క్రీడలు ఉన్నపటికీ అతి కొద్ది మందికి మాత్రమే ఈ డ్రాగన్ బోటు పోటీలపై అవగాహన ఉంటుంది. మన భారతదేశంలో కేరళ సాంప్రదాయ క్రీడగా కేరళలోని చిన్న చిన్న కాల్వగట్లలో చెరువులు లేదా అక్కడ పరిసరాలు ప్రవహించే నదులలో ఈ బోటింగ్ పోటీలను నిర్వహిస్తుంటారు. వాటిని మనం సినిమాల్లోనే చూస్తుంటాం కానీ అది కూడా ఒక టోర్నమెంటు ఏషియన్ గేమ్స్ లో బోటింగ్ పోటీలో ఉంటాయని చాలా కొద్దిమంది మాత్రమే అవగాహన ఉంటుంది. అలాంటి పోటీలలో చైనా, జపాన్, టోక్యో, వంటి నగరాలలో నిర్వహించే బోటింగ్ పోటీలను డ్రాగన్ బోట్ పోటీలు అంటారు. ఏషియన్ గేమ్స్ పోటీలలో కూడా ప్రాధాన్యత సంతరించుకోవడంతో మనం భారతదేశంలో క్రీడాకారులు ఈ బోటింగ్ పోటీలలో ఆసక్తి చూపుతూ ఎన్నో పథకాలు సాధిస్తున్నారు. అయితే ఇలాంటి ఒక ప్రాధాన్యత సంతరించుకున్న డ్రాగన్ బోట్ పోటీలలో సత్తా చాటేందుకు కర్నూలు జిల్లా క్రీడాకారులు సిద్ధమవుతున్నారు.

ప్రస్తుతం మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తిరుపతి, విజయవాడ, ఏలూరు, ప్రాంతాల్లో మాత్రమే ఈ డ్రాగన్ బోర్డు పోటీలకు సంబంధించిన శిక్షణ ఇస్తున్న నేపథ్యంలో కర్నూలు జిల్లాకు చెందిన కొంతమంది క్రీడాకారులు ఏషియన్ గేమ్స్ పోటీలలో పాల్గొని విజయం సాధించడంతో రాష్ట్ర ప్రభుత్వం కర్నూల్ పట్టణంలో కూడా ఈ డ్రాగన్ బోర్డు పోటీలకు సంబంధించి శిక్షణ ఇచ్చేందుకు డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ %ఱూా% ఆధ్వర్యంలో కర్నూల్ పట్టణంలోని నగరవనం గారికి చెరువులో ఈ శిక్షణకు ఏర్పాట్లు చేసారు. దాదాపు 3 లక్షలకు పైగా విలువచేసే ఒక డ్రాగన్ బోట్ ను ఏర్పాటు చేసారు. అందులో 10 ం 2 పద్ధతిలో క్రీడాకారులు పాల్గొని విజయం సాధించేలా అద్భుతమైన శిక్షణను అందిస్తున్నారు. ఈ శిక్షణకు సంబంధించి పోలీస్ డిపార్ట్మెంట్ కు చెందిన కానిస్టేబుల్ చంద్రశేఖర్ ను అటాచ్మెంట్ పద్ధతిలో డీఎస్సీ ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చేందుకు ప్రత్యేకంగా నియమించారు. ప్రస్తుతం శిక్షకుడు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో దాదాపు 14 నుంచి 18 మంది విద్యార్థులు ప్రతిరోజు నగరానికి 12 కిలోమీటర్ల దూరంలో ఉన్న గార్గేయపురం చెరువులో ప్రత్యేక శిక్షణ తీసుకుంటున్నారు. అయితే ఆ విద్యార్థులను నగరం నుంచి శిక్షణ ప్రదేశానికి తీసుకు శిక్షకుడు చంద్రశేఖర్ తన సొంత నిధులతో వారిని తీసుకువెళ్లి అక్కడ ప్రత్యేక శిక్షణ ఇచ్చి మరి వారిని తీసుకురావడం చేస్తూ కేవలం నాలుగు నెలల లోపే డిస్టిక్ లెవెల్ నుంచి స్టేట్ లెవెల్ స్టేట్ లెవెల్ నుంచి నేషనల్ లెవెల్ వరకు డ్రాగన్ బోర్డ్ పోటీలలో పాల్గొని విజయం సాధించేలా విద్యార్థులకు అద్భుతమైన శిక్షణను అందిస్తున్నారు. అయితే ప్రస్తుతం ఉన్నటువంటి ఒకే బోట్ కాకుండా ప్రభుత్వం ఇంకా రెండు బోట్లను ఏర్పాటు చేసి వాటికి కావాల్సిన సౌకర్యాలు మెరుగుపరిస్తే ఇంకా ఎక్కువమంది విద్యార్థులు శిక్షకుడు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మంచి శిక్షణ పొంది మంచి విజయాలు సాధించేందుకు ఆకాశం ఉంటుందని విద్యార్థుల తల్లిదండ్రులు తెలుపుతున్నారు.

నూతన కేంద్రీయ విద్యాలయ ప్రారంభానికి చర్యలు తీసుకోండి

దొరపల్లిగుట్ట హౌసింగ్ కాలనీలో మౌలిక వసతులు కల్పించండి -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

డోన్ , మే 10, రిపబ్లిక్ న్యూస్ ::
డోన్ పట్టణంలో ఈ విద్యా సంవత్సరం నుండి నూతన కేంద్రీయ విద్యాలయ ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి కేంద్రీయ విద్యాలయ అధికారులను ఆదేశించారు. శనివారం డోన్ పట్టణంలో ఐటిఐ కాలేజీలో ఈ ఏడాది నూతన కేంద్రీయ విద్యాలయ ప్రారంభానికి అవసరమయ్యే తాత్కాలిక భవనాలను పరిశీలించారు.
డోన్ పట్టణంలో కేంద్రీయ విద్యాలయం ప్రారంభానికి అనుమతులు వచ్చిన నేపథ్యంలో ఈ విద్యా సంవత్సరం నుండి ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ ను కలెక్టర్ ఆదేశించారు. ప్రస్తుతం కేంద్రీయ విద్యాలయ భవనాలు నిర్మాణంలో లేనందువల్ల తాత్కాలి ఏర్పాటుకు ప్రభుత్వ ఐటిఐ కాలేజీ భవనాలను కలెక్టర్ పరిశీలిస్తూ మౌలిక వసతుల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అవసరమయ్యే తరగతి గదులు,

టాయిలెట్లు త్రాగునీటి వసతి ఇతర మౌలిక సదుపాయాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాల్సి ఉందని కలెక్టర్ సంబంధిత అధికారులను కలెక్టర్ సూచించారు. డోన్ పట్టణ సమీప ప్రాంతంలో కేంద్రీయ విద్యాలయ శాశ్వత భవనాల నిర్మాణానికి గుర్తించిన 9.5 ఎకరాల స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు. సంబంధిత స్థలంలో విద్యుత్ స్తంభాలు, సర్వీస్ వైర్ల తొలగింపుకు చర్యలు తీసుకోవాలని ట్రాన్స్కో అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

దొరపల్లిగుట్ట హౌసింగ్ కాలనీలో మౌలిక వసతులు కల్పిస్తాం - జిల్లా కలెక్టర్

అనంతరం డోన్ పట్టణ శివారు ప్రాంతంలో ఉన్న దొరపల్లిగుట్టలో నిర్మించనున్న హౌసింగ్ కాలనీ కలెక్టర్ పరిశీలించారు. హౌసింగ్ కాలనీలో 1554 గృహాలు మంజూరు కాగా 766 మంది లబ్ధిదారులు గృహాలు పూర్తి చేసుకున్నారని హౌసింగ్ ఏఈ కలెక్టర్ కు నివేదించారు. గుట్టపై గృహాలు మంజూరు కావడం వల్ల త్రాగునీటి వసతి, రహదారి సౌకర్యం ఇబ్బందిగా ఉన్నట్లు కలెక్టర్ కు వివరించారు. వాటర్ గ్రిడ్ ద్వారా పైప్ లైన్ వేసి శాశ్వత ప్రాతిపదికన నీటి సరఫరా కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ను కలెక్టర్ ఆదేశించారు. త్రాగునీటి వసతితో పాటు రహదారి సౌకర్యం, విద్యుత్ తదితర మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని మిగిలిన లబ్ధిదారులు ముందుకు వచ్చి గృహాలు నిర్మించుకునేందుకు ప్రోత్సహించాలని హౌసింగ్ ఇంజనీర్లను కలెక్టర్ ఆదేశించారు. అలాగే అవసరమైన మౌలిక వసతుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. డోన్ ఆర్డీవో నరసింహులు, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ గౌడ్, తాసిల్దార్ నాగమణి, జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రెడ్డి, డిప్యూటీ డిఇఓ సుధాకర్ రెడ్డి, హౌసింగ్ డిఈ కృష్ణారెడ్డి, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

ప్రజా రిపబ్లిక్ దిన పత్రిక
ప్రతి అక్షరం ప్రజల కోసం
9948814188,
9985876888
ప్రకటన
ప్రజా సమస్యల పై అనునిత్యం ప్రజా గళాన్ని అక్షర సత్యాలతో కూడిన
సంచలన వరుస కథనాలను అందిస్తూ దూసుకెళ్తున్న
ప్రజా రిపబ్లిక్ దినపత్రికకు రెండు తెలుగు రాష్ట్రాలలో
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ జిల్లాలలో, నియోజకవర్గాలలో
స్టాప్ రిపోర్టర్లు, పాత్రికేయులు, మండలాల నందు పాత్రికేయులు కావలెను.
ప్రజల పక్షాన నిలుస్తూ సమస్యల పరిష్కారానికి అక్షర పోరాటం
చేయడానికి మాతో కలిసి పని చేసేందుకు ఆసక్తి గల అభ్యర్థులు
కర్నూలు మరియు నంద్యాలలోని మా కార్యాలయముల
నందు లేదా ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.
ప్రజా రిపబ్లిక్ దినపత్రిక కార్యాలయం, షాప్ నెం: 26, మొదటి అంతస్తు, శ్రీనివాస కాంప్లెక్స్, శ్రీనిధి టిఫిన్ సెంటర్ ఎదురుగా, నంద్యాల - 518501
డోర్ నెం:46/181/బి-1, మనోజ్ టాలెంట్ స్కూల్ దగ్గర, బుధవార పేట, కర్నూలు - 518001
బొజ్జ నాగేంద్ర
ఎడిటర్ & మేనేజింగ్ డైరెక్టర్

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com